


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 20 మార్చి 2025 16 పేజీలు


# ఒంటికైన... రెంటికైన గుక్క పట్టాల్సిందే..!

- 73 మంది విద్యార్థిని, విద్యార్థులకు రెండు మరుగుదొడ్లు
- కాలకృత్యాల కోసం ఆరు బయటకు వెళ్లాల్సిందే
- భయ బ్రాంతులకు గురవుతున్న తల్లితండ్రులు
- అవస్థలు పడుతున్నా విద్యార్థులు
- ఉన్నతాధికారులు, దాతలు స్పందించాలని వినతి





**సూర్య,రాయికల్**

మూడు గ్రామాలకు ఒక్కటే ఉన్నత పాఠశాల.. అక్షరాలను అభ్యసించేది అంతా అమాయకమైన మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఆడ,మగ పిల్లలు.ఉన్నత చదువుల లక్ష్యంగా ఉన్న ఊరిలో విద్యను అభ్యసిస్తే,అగచాట్లు తప్పడం లేదు ఆ విద్యార్థిని,విద్యార్థులకు.ఒంటికైనా,రెంటి కైనా గుక్కపటాల్సిందే..వివరాల లోకి వెళితే రాయికల్ మండలంలోని ఆలూరు (మిగతా 2లో)

పదవతరగతి పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్య అధికారి,చీఫ్ సూపర్డింట్ వెహికల్ ఇంచార్జ్, సిట్టింగ్ స్వాడ్, ప్రిన్సిపల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో మొత్తం 67,పరీక్ష కేంద్రాలలో 11,865 మంది విద్యార్థులు బ్యాక్ లాగ్ విద్యార్థులు 285 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21,వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్నాయని అన్నారు. అన్ని పరీక్షలను ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన జాగ్రత్తలు (మిగతా 2లో)



కనుమరుగవుతున్న అంకమెట్టు

# చారిత్రక ఆనవాళ్లు

**సూర్య పాలకుర్తి**





- హద్దు అదుపు లేని బోర్ బ్లాస్టింగ్‌లు..
- కూలుతున్న రైతుల వ్యవసాయ బావులు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు

మాధక ద్రవ్యాల నిర్మూలనకు

# పకడ్బందీ చర్యలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



- యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

వైభవంగా

# ధర్మపురీశుల రథోత్సవం

- భక్త జనసంద్రంగా ధర్మపురి క్షేత్రం

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో ఈనెల 10 నుండి నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ధర్మపురీషులు రథోత్సవ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. దేవస్థానం ఈఓ సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ యోగ, ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి వారల రథోత్సవం వేలాది మంది భక్తుల జయ జయ ధ్వనుల మధ్య బుధవారం అత్యంత వైభవంగా సాగింది. దేవస్థానం ఆధ్వర్యంలో రథోత్సవానికి ముందు యజ్ఞాచార్యులు కందాలై (మిగతా 2లో)



# ఒంటికైన..రెంటికైన గుక్క పట్టాల్సిందే..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో ఉత్తమ పాఠశాలగా పేరు గాంచింది.విద్యను అందించడంలో,విద్యార్థులను విద్యతోపాటు వివిధ రంగాలలో ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడానికి విశిష్టంగా గురువులు కృషి చేస్తున్నారు.ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రక్కన గల వీరాపూర్, రాజనగర్,రాజనగర్ తండా,ఆలూరు గ్రామ విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసించడానికి వస్తున్నారు.మూడు గ్రామాల విద్యార్థులకు ఈ ఆలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలే దిక్కు.ఇట్టి పాఠశాలలో ఆయా గ్రామాల నుంచి వివిధ వర్గాలకు చెందిన పిల్లలు విద్యను అభ్యసించేందుకు వస్తున్నారు.ఇట్టి పాఠశాలలో 31మంది బాలికలు,42 మంది బాలురు విద్యను అభ్యసిస్తున్నారు.వీరందరికీ కలిపి రెండు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి.వీరికి ఒంటికైన రెంటికైన



వెళ్లాలంటే గంటల తరబడి వేచి చూడాల్సిందే, గుక్క పట్టుకొని ఆగాల్సిందే,భరించక బయటకు పోతే బయట పాములతో,వ్యవసాయ బావులతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనలకు గురవుతున్నారు విద్యార్థులు.పిల్లల భాదలను భరించలేక బయట స్కూళ్లకు పంపుదమంటే సరైన బస్సుల,వాహనాల సౌకర్యం లేక అవస్థలు పడుతున్నామని తల్లిదండ్రులు వాపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసినప్పటికీ, వారు ప్రభుత్వం ఆశించిన రీతిలో పని చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేసినప్పటికీ మరుగు దొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.

## భయాందోళనల మధ్య బడికి పంపుతున్నాము

**- విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన.**

మూడు గ్రామాలకు కలిపి ఒకటే ఉన్నత పాఠశాల ఉంది మా గ్రామాలకు సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులను ఇతర పాఠశాలలకు పంపలేకపోతున్నాము. అందుబా




టులో ఉన్న పాఠశాలకు పంపిస్తే, సరైన మరుగుదొడ్లు లేకపోవడంతో మా పిల్లల అవస్థలు భరించలేకపోతున్నాము.పాఠశాల మొత్తానికి ఒకటే మరుగుదొడ్డి దానిలోనే బాలికలకు ఒకవైపు, బాలురకు మరొకవైపు కేటాయించి ఉండడంతో విద్యార్థిని విద్యార్థులు బాత్రూం కు వెళ్లాలంటే వారికి తిప్పలు తప్పడం లేదు. అత్యవసరమైతే ఆరు బయటకు వెళితే పక్కనే వ్యవసాయ బావులు క్రిమి కీటకాలు బెడదతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలో ఉన్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు,గ్రామంలోని యువత,దాతలు స్పందించి గ్రామ ఉన్నత పాఠశాలలో మరుగు దొడ్డి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మూడు గ్రామాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కనుమరుగవుతున్న అంకమెట్టు చారిత్రక ఆనవాళ్లు

**సూర్య పాలకుర్తి**

రైతుల ఇలవేల్పు అయిన పాలకుర్తి మండలం రామారావుపల్లి, జయ్యారం గ్రామ శివారులోని అంక మెట్టుగుట్ట ఆనవాళ్లు రానున్న కొద్ది రోజుల్లో కనుమరుగ అయ్యే దాఖలాలు కళ్ళముందు కనబడుతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంకమెట్టు గుట్టల్లో కొలువై ఉన్న చిన్నయ్య పెద్దయ్య దేవుడు ఆనవాళ్లుకు భంగం కలిగే సూచనలు కనిపిస్తుండడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. ఇష్ట రాజ్యాంగ జరుగుతున్న బోర్ బ్లాస్టింగ్ వల్ల అటు గుట్ట ఆనవాళ్లు కనుమరుగవడమే కాకుండా ఇటు రైతుల వ్యవసాయ బావులు కూడా కూలిపోవడంతో రైతులు లబోదిబో అంటున్నారు. ఈ బోర్ బ్లాస్టింగ్ వల్ల భూగర్భ జలాలు ఐదు కిలోమీటర్ల మేరకు అడుగంటుతుండడంతో రైతుల ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. సర్వే నెంబరు 322లో అంకమెట్టు గుట్ట ఉంది. ఈ గుట్టకు



వందల ఏళ్ళ చారిత్రక నేపథ్యం ఉన్నది. పాండవులు కొలిచిన చిన్నయ్య, పెద్దయ్య దేవుళ్ళు అంకమెట్టు గుట్టలో కొలువై ఉన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రైతులందరికి చిన్నయ్య, పెద్దయ్య దేవుళ్ళు అంటే ఎంతో భక్తి గౌరవం. నాగలి పట్టే రైతులు ఈ గుట్టకు వెళ్లి స్వామివార్ల వద్ద పూజలు చేసి తమ పంట పొలాలకు ఎలాంటి చీడపీడలు సోకకుండా పంట దిగుబడి పెరగాలని పసుపు బండారిని తీసుకువచ్చి ప్రతి మడిలో చల్లుకుంటారు. అట్లాంటి నేపాధ్యమున్న అంకమెట్టు గుట్టకు ఇష్ట రాజ్యాంగం పేలుడు పదార్థాలను వినియోగిస్తున్నారు.

### బోరు బ్లాస్టింగులు!

క్వారీలో బోరు బ్లాస్టింగులకు (డ్రిల్లింగ్ యంత్రంతో కొండపై వరుసగా పెద్ద పెద్ద రంధ్రాలు పెట్టి, వాటిల్లో మందుగుండు సామగ్రిని పెట్టి పేలుస్తారు.) అనుమతులు లేవు. కానీ అక్కడి క్వారీ నిర్వాహకులు యథేచ్ఛగా పేలుడు సామగ్రి వినియోగిస్తున్నారు. ఒక్కసారి పేలుడు నిర్వహిస్తే కనీసం వందల లారీలకు తక్కువ కాకుండా రాయి అందుబాటులోకి వస్తుంది. దీనివల్ల క్వారీల నిర్వాహకులకు కూలీల ఖర్చు బాగా తగ్గుతుంది. ఈ తరహా పేలుళ్లను గతంలోనూ నిర్వహించారు.. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత కూడా నిర్వహిస్తూనే వున్నారు. అధికారంలో ఏ పార్టీ వున్నప్పటికీ, క్వారీల నిర్వాహకుల అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.

### హద్దులు లేకుండా అక్రమ వ్యాపారం..

క్వారీలో మైనింగ్ నిర్వహించే వ్యాపారులకు హద్దులు, ఎల్లలు అంటూ ఏమి ఉండవు. వీరు మైనింగ్ అనుమతులు తెచ్చుకునేది కొంత ప్రాంతానికే కానీ మైనింగ్ నిర్వహించేది మాత్రం వారి ఇష్టానుసారం. ఇప్పటికే అక్రమంగా తవ్వి మైనింగ్ నిర్వహించారని తెలుస్తుంది. ఏకకాలంలో రెవెన్యూ, మైనింగ్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే తప్ప అక్కడ ఏం జరిగిందనేది, ఏం జరుగుతుందనేది ఎవ్వరికీ అంతుచిక్కదు. ఇంత జరిగుతున్నా అధికారులు ఈ మైనింగ్ ని ఎందుకు నిలుపుదల చేయడం లేదని మిలియన్ డాలర్ల ప్రశ్న గా మారింది.

# మాధకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా పోలీస్, ఎక్సైజ్ సహా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు.కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని, డ్రగ్స్ బారిన పడిన అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన కూడా ఉందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా ఇదివరకే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మరో దఫా అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులకు డాగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున అధికారులందరి సమన్వయంతో ఇప్పటికే జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీ మాధవి, డిడబ్ల్యుఓ సబిత, డీఈఓ జనార్ధన్, డిఎంహెచ్వో వెంకటరమణ పాల్గొన్నారు.

# వైభవంగా ధర్మపురీశుల రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

పురుషోత్తమాచార్య ఆధ్వర్యంలో పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్య, అర్చకులు వంశీలు స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ముందు వివిధ రకాల పూలతో అలంకరించిన రథాల పైన స్వామి వారల ఉత్సవమూర్తులను ఆశీనులను చేశారు. భక్తులు వరుస క్రమంలో క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయం ముందు నుండి స్థానిక నంది కూడలి వద్దకు స్వామివారి రథాలను ఊరేగించారు. భక్తులు, మహిళలు, దారి పొడవునా మంగళహారతలతో స్వామి వారలకు స్వాగతం పలికారు. భక్తులు రథాలపై ఆశీనులైన స్వామివారలపై బుక్కా గులాలు చల్లి తమ భక్తిని చాటుకున్నారు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ధర్మపురి క్షేత్రం జనసంద్రంగా మారింది. గోవిందా నామస్మరణలతో ధర్మపురి క్షేత్రం పులకించిపోయింది. క్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్మపురి సిఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, వేదపండితులు ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్, సూపరింటెండెంట్ ద్యావల్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలి అలాగే స్ట్రాంగ్ రూమ్ ల వద్ద తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ టీవీ కెమెరాల నిఘాలో పరీక్షలను జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు మొబైల్ ఫోన్స్ స్మార్ట్ వాచ్లు అనుమతి లేదని అన్నారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు ఉంటుందని పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని.అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్య అధికారి రాము, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆహార నాణ్యతపై విరివిగా తనిఖీలు నిర్వహించాలి

## - ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ హాస్టళ్లు, హెూటళ్లు, ఆహారం తయారు చేసే కేంద్రాల్లో విరివిగా తనిఖీలు చేసి ఆహార నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత పై ఫుడ్ సేఫ్టీ జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆహార కల్తీ, నాసిరకమైన ఆహారం తయారు చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో అనుబంధ శాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించుకోవాలని, వాటి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా హెూటళ్లు, ఐస్ పాయిం ట్లు, పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేయాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకి సరఫరా అవుతున్న ఆహార వస్తువులు, వంటకు వినియోగిస్తున్న సరుకులను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో చిరు తిండి అమ్మకాలు సాగిస్తున్న చిన్న వ్యాపారుల వివరాలు సేకరించా లని, ఆహారం తయారు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆహార సంబంధిత వ్యాపారం చేస్తున్న వ్యాపారం చేస్తున్నవారు నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహారం అమ్మకాలు సాగించే చోట పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం వినియోగదారులకు అందజేయాలని అన్నారు.పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో నడుస్తున్న ఆహార తయారీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. హెూటల్లు, హాస్టల్లో వంటగది, వాష్ ఏరియా శుభ్రంగా ఉంచాలని సూచించారు. వీధి అమ్మకం దారులకు ఫుడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సునీత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుజాత, డిడబ్ల్యూఓ సబిత, డిఎస్ఓ శ్రీనివాస్, డీఏవో భాగ్యలక్ష్మి, డిఇఓ జనార్ధన్ పాల్గొన్నారు.

## విలాసాగర్ హైస్కూల్లో
# జోరుగా హుషారుగా విడ్కోలు వేడుకలు

**సూర్య బోయినపల్లి**

విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం జోరుగా హుషారుగా వేడుకలు కొనసాగింది. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని హెచ్ఎం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కలిసి చదువుకున్న జ్ఞాపకాలను, ఉపాధ్యాయులు బోధించిన తీరును నెమరు వేసుకోని, తాము ఏదేని తెలిసి తెలియక తప్పులు చేసి ఉంటే మన్నించాలని ,మా ఉజ్వల భవిష్యత్తుకు మాకు విద్యా బోధన చేసిన గురువులు ఆశీర్వదించి మమ్ములను ఈ పాఠశాల నుండి సాగనంపాలని విద్యార్థులు వారి వారి అభిప్రాయాలను కంఠతడి పెడుతూ వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు బొలగం శ్రీనివాస్



మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠశాల విద్యార్థి దశ చాలా కీలకమైందన్నారు. ఈ దశలోనే అన్ని రంగాలలో రాణిస్తూ సమాజాభివృద్ధి కోసం తల్లిదండ్రుల ఆశయాల నెరవేర్చడంలో వారి వారి ఉజ్వల భవిష్యత్తును ఏర్పరచుకోవడంలో పాఠశాల స్థాయి కీలకమైనదనే విషయాన్ని గుర్తుతెరగాలన్నారు. రానున్న పరీక్షలలో పట్టుదలతో విద్యార్థులు పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని శ్రీనివాస్ కోరారు . ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రింటర్ అందజేసిన పి ఎస్ రవీంద్ర వసుంధర. విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక ఉపాధ్యాయురాలుగా పనిచేసి ఫిబ్రవరి లో పదవి విరమణ పొందిన వసుంధర పిఎస్ రవీంద్ర దంపతులు జిరాక్స్ ప్రింటర్ మిషన్ ని పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి...
### - గుండారపు కృష్ణారెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ లో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పదివేల కోట్ల నిధులు కేటాయించాలని,రాజీవ్ యువ వికాస్ పథకంలో నిరుపేద రెడ్డిలను చేర్చాలని రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి కోరారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి అధ్యక్షతన జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి రెడ్డి బిడ్డ సురవరం




ప్రతాపరెడ్డి పేరు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం పేద రెడ్డిలను దృష్టిలో పెట్టుకొని పది వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో పేద రెడ్డిలకు దరఖాస్తు చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని అన్నారు.తీన్మార్ మల్లయ్య రెడ్డిల పైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనిచో అతనిపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి,గుల్లపల్లి నరసింహారెడ్డి,డబ్బు తిరుపతి రెడ్డి,గడ్డమీద ప్రసాద్ రెడ్డి,కూతురు వెంకట్ రెడ్డి, లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి,ఉపాధ్యక్షురాలు మడుపు ప్రమోద రెడ్డి,మహిళా సంయుక్త కార్యదర్శి దుంద్ర జలజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలను అమలు చేయవలసిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
### - చాడ వెంకటరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ,బీసీ కులగణన చట్టాలను సిపిఐ పార్టీ స్వాగతిస్తుందని,ఈ రెండు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు.సిరిసిల్ల కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదం



తెలపడాన్ని హర్షిస్తున్నామని,బీసీ కులగణనకు చట్టబద్ధత కల్పించడం సిపిఐ పార్టీ స్వాతిస్తుందన్నారు. దళితుల 30 ఏళ్ల కల నేడు సహకారం అయిందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ముందుకు సాగడం హర్షణీయమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో నిరుపేద వర్గాలకు ఉపయోగకరంగా ఉండేలా నిధులు కేటాయించాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయిని అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్, మీసం లక్ష్మణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర రాకేష్, మంద అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి
### - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్

**సూర్య గంభీరావుపేట**



విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం సరికాదన్నారు.మొత్తం బడ్జెట్ 3,04,965 కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి 23 వేల 108 కోట్లు రాష్ట్ర విద్య రంగా అభివృద్ధికి సరిపోవని ఈ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్‌కు సంబంధించింది 8 వేల కోట్ల దాకా పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కేవలం 7.57 % మాత్రమే నిధులు కేటాయించారని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలు అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు హాస్టల్స్ గురుకులాలు యూనివర్సిటీలు అభివృద్ధి కావాలంటే 30% నిధులు విద్యారంగానికి కేటాయిస్తేనే అభివృద్ధి చెందుతా యన్నారు. రాను రాను విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రినీ కేటాయించి, విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉద్యమాలు చేస్తామని కళ్యాణ్ కుమార్ హెచ్చరించారు.

## భక్తుల చెంతకే భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



శ్రీరామనవమినీ పురస్కరించుకొని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో ద్వారా అందచేస్తామని సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు తెలిపారు. బుధవారం రోజున సిరిసిల్ల బస్ స్టేషన్‌లో తలంబ్రాల బుకింగ్ రశీదు పుస్తకాలను ఆవిష్కరించినారు.అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ కల్యాణ తలంబ్రాలు బుకింగ్ కోసం భక్తులు సిరిసిల్ల బస్టాండ్‌లోని కార్గో కార్యాలయంలో,డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వద్ద,ఏజెంట్‌ల వద్ద 151/-లు చెల్లించి బుకింగ్ రసీదును పొందగలరని సూచించారు.స్వామివారి కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని శ్రీరాముడి ఆశీస్సులను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, కార్గో సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.తలంబ్రాలు బుకింగ్ కోసం 9154298576, 9154298577, 9492448189 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## మానవత్వం చాటుకున్న కాటి కాపరి
### - మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య బోయినపల్లి**



గ్రామాల్లో ఎవరు మృతి చెందిన కాటికాడ మృతుల కుటుంబుకులను అడుక్కోవడానికి ఉండే కాటి కాపరి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే బోయినపల్లికి చెందిన సురకాని మల్లేశం రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతిచెందగా దాన సంస్కారాలు బుధవారం జరిగాయి. మృతుని కుటుంబం నిరుపేద కావడంతో దాహన సంస్కారాలు చేయలేని పరిస్థితిలో మృతదేహాన్ని దహన సంస్కారాలు చేయడానికి తీసుకెళ్లగా కాటి కాడ మృతుని కుటుంబాన్ని డబ్బులు అడుక్కోవడానికి ఉండగా మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి చూసి చలించిపోయి, తానే మృతుని కుటుంబానికి ఒక వేయి నూట పదహారు రూపాయలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నాడు.

## విద్యార్థుల ఫోటోలతో క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య చందుర్తి**



చందుర్తి పాఠశాలలో విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి వినయ్ కుమార్, ఉపాధ్యాయ బృందం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ మన మండలంలో ఉన్నటువంటి ఏకైక( పీఎం శ్రీ పాఠశాల ఎంపీపీస్) చందుర్తి పాఠశాల చాలా అద్భుతమైన వినూత్న కార్యక్రమాలను చేపడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థుల వ్యక్తిగత ఫోటోలతో కూడినటువంటి క్యాలెండర్ను రూపొందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందిస్తూ విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఆదరాభిమానాలను చూరకుంటుందని ఇదే ఆనవాయితీని మున్ముందు కొనసాగిస్తూ పాఠశాలలో ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంపొందించడానికి ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత, గుర్రం బాలకిషన్, ప్రసాద్, శ్రీధర్, రవి, నరేష్, అనిత, మమత, స్వప్న జ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్
### - స్కూల్ ఆవరణలో మొక్కలు నాటిన విద్యార్థిని ప్రణిత..

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గారు చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ చిన్న కుమార్తె ప్రణిత జన్మదినం పురస్కరించుకొని తమ సహచర విద్యార్థులతో కలిసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# బడ్జెట్‌లో బడుగు బలహీన వర్గాలకు మొండి చేయి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




రాష్ట్ర బడ్జెట్‌లో బడుగు బలహీన వర్గాలకు మొండి చేయి చూపారని బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విమర్శించారు. బుధవారం జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహిళలకు 2500పెన్షన్ ఇస్తామని చెప్పారు. 8లక్షల కోట్ల అప్పు అంటూ 6500కోట్ల వడ్డీ కడుతున్నామని ఇప్పటివరకు మీరు 1లక్ష 50వేల కోట్ల అప్పులు చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో ఏ లోటు లేకుండా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. దావ వసంత సురేష్ మాట్లాడుతూ బడ్జెట్‌లో ఎటువంటి సామాజిక న్యాయం లేదు. ఆరు గ్యారెంటీలకు మంగళం పాడిన సర్కార్, 420హామీలు చెప్పి కేసీఆర్ సంక్షేమ పథకాలను పేరు మర్చి మభ్యపెట్టారు. పెన్షన్ పెంపు లేదు, కులవృత్తులను ఆగం చేసింది కాంగ్రెస్ సర్కార్ కేసీఆర్ పాలనలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించి ఆర్థికంగా సామాజికంగా ఎదిగే విధంగా ప్రోత్సహించింది. పంటలు ఎందుతున్నాయి అవగాహన లేని ఇరిగేషన్ మినిస్టర్ పసుపు మద్దతు ధర లేదు రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇంకా అందలేదుఎరువుల కోసం రైతుల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్,అర్బన్ మండల అధ్యక్షులు తుమ్మ గంగాధర్, రూరల్ మండలం అధ్యక్షులు ఆనంద్ రావు,మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్,మాజీ జడ్పీటీసీ మహేష్, ప్యాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్, మాజీ ప్యాక్స్ అధ్యక్షులు సత్యం రావు,ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు,మజాహిర్ రిజ్వాన్, కల్లూరి హరీష్,నీలి ప్రతాప్, ప్రశాంత్ బాలే చందు అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిమ కళాశాలకు పార్థివ దేహం దానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన చిట్ల భూమక్క (85) నాలుగు రోజుల క్రితం స్వగృహంలో మృతి చెందారు.అయితే భూమక్క కుమారుడు చిట్ల రవీందర్ ఆమె పార్థీవ దేహాన్ని ప్రతిమ మెడికల్ కళాశాలకు దానం చేశారు. అయితే తల్లి ఎప్పటికి బతికుండాలానే అలోచించి కొన్ని నెలల క్రితం తల్లి భూమక్క పార్థివా దేహం ఇతరులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో కరీంనగర్‌లోని ప్రతిమ మెడికల్ కాలేజీకి దానం చేస్తానని రవీందర్ రాసిచ్చాడని తెలిపారు. భూమక్క నాలుగు రోజుల క్రితం మృతి చెందగా మెడికల్ కాలేజీకి సమాచారం అందించారు. కాలేజీ నుండి డాక్టర్లు జగిత్యాలకు చేరుకోగా కొన్ని గంటల సమయం కావాలని కుటుంబ సభ్యులు కోరారు. అయితే తల్లి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసి మృత దేహాన్ని కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయులు వెంటా రాగా హిందూ సాంప్రదాయం ప్రకారం స్మశాన వాటికకు తీసుకెళ్లి కాష్టం మీద పెట్టి కొడుకు రవీందర్‌తో అగ్గి పెట్టించి అంత్యక్రియలు జరిపినట్టు చేసి అనంతరం మృత దేహాన్ని కాలేజీకి అప్పగించారు. భూమక్క మృతదేహం ఎప్పటికి సజీవంగానే ఉంటుందని, వైద్య కళాశాలలో ఎందరో వైద్య విద్యార్థులకు భూమక్క చనిపోయిన ఉపయోగపడుతూ ఆదర్శంగా ఉంటుందని, దేహాన్ని దానం చేసిన కొడుకు రవీందర్ కుటుంబ సభ్యులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాలేజీకి చెందిన డాక్టర్లు పేర్కొన్నారు. 20 ఏళ్ల వరకు కాలేజీలో భూమక్క పార్థివ దేహం ఉంటుందని, కుటుంబ సభ్యులు కాలేజీకి వచ్చి చూసుకోవచ్చని యాజమాన్యం తెలిపారని చెప్పారు. చిట్ల రవీందర్ కుటుంబం తల్లి చనిపోయిన దుఃఖంలో ఉన్నప్పటికీ మాట ప్రకారం తల్లి పార్థివదేహం వైద్య కాలేజీకి దానం చేయడాన్ని పలువురు అభినందించారు. ఇప్పటికి జగిత్యాల నుండి కేవలం ముగ్గురు మాత్రమే పార్తివాదేహాలు దానం చేయగా అందులో చిట్ల భూమక్క ఉన్నారు.



PRATHIMA INSTITUTE OF MEDICAL SCIENCES
NAGUNOOR, KARIMNAGAR (T.S)
DEPARTMENT OF ANATOMY
Certificate
This is to certify that
Sri/Smt. Chitla Bhoomakka
W.o./S/o. M/o Chitla Ravinder
Through Voluntary
aged about (85) years, has given consent to donate her/his body to the Department of Anatomy, Prathima Institute of Medical Sciences, Karimnagar, for Anatomical Study after his/her demise.
She/He has submitted all the requisite papers such as Appreciation and Affidavit after fulfilling all the formalities and conditions duly notarised.
DEAN
Prathima Institute of Medical Sciences, Karimnagar.
Date: 15/3/25
Place: Jagtial
Professor & Head, Dept. of Anatomy

## వేసవిలో రైతులకుసాగు నియంత్రణపై సూచనలు

**- జిల్లా వ్యవసాయ అధికారి**

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం లోని పలు గ్రామాలను జిల్లా వ్యవసాయ అధికారి సందర్శించి, మధాపూర్, చిన్న మెట్‌పల్లి, పైడిమడుగు గ్రామాల సహకార సంఘాల ఎరువుల గోదాములను సంబంధించిన రిజిస్టర్లను మొదటగా తనిఖీ చేసి, స్టాక్ బోర్డుల యాజమాన్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాదాపూర్ గ్రామంలోని ఆయిల్ పాం పంట క్షేత్రాలను సందర్శించి రైతులకు వేసవిలోసాగు నియంత్రణకు తీసుకోవలసిన పలు జాగ్రత్తల గురించి అవగాహన చేశారు. ఆసక్తి కలిగిన రైతులు తప్పని సరిగా ఆయిల్ పామ్ పంటను యధావిధిగా పండించి స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఈ పంట సాగుకు ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ గురించి రైతులకు తెలిపారు, ప్రస్తుతం వరి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు, కోరుట్ల మండలంలో ఉన్న అన్ని రకాలపంటల పరిస్థితులని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారితో పాటు సహాయ వ్యవసాయ సంచాలకులు, కోరుట్ల, మండల వ్యవసాయ అధికారి, సింగిల్ విండో అధ్యక్షుడు లు ఆదిరెడ్డి, జగన్మోహన్ రావు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కారు బోల్తా తప్పిన ప్రమాదం

**సూర్య మేడిపల్లి**



కథలాపూర్ మండలం బొమ్మేన గ్రామానికి చెందిన పెద్ద అంజిరెడ్డి జగిత్యాల వెళుతున్న క్రమంలో తను ప్రయాణిస్తున్న TS21F1919నెంబర్ గల కారు మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామ శివారులో అదుపుతప్పి బోల్తా పడింది.కారు నడుపుతున్న అంజిరెడ్డి స్వల్ప గాయాలతో బయట పడ్డాడు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తాళ్ళ ధర్మారం గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్దకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సహకారంతో నిదులు 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్ల మహిపాల్ రెడ్డి,నారపాక రమేష్,వార్డు సభ్యులు చల్ల లక్ష్మణ్, బందేల మల్లేష్,మేడి గంగారాజం,గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ జూపల్లి మల్లేశం,మాజి ఎంపీటీసీ బర్ల లక్ష్మీ నారాయణ, ఏనుగు జోగ రెడ్డి,మెడిసెట్టి సత్యనారాయణ,పెద్ద గౌడ్ పర్వతం రాజన్న,బర్ల పెద్ద రాజేశం,చిక్రమ్ మారుతి, బద్ది భీమయ్య,సదాల అశోక్, పొలస వినోద్,నల్ల గంగారెడ్డి,చుక్కరెడ్డి,బండ మహేష్,పర్వతం మహేందర్,పర్వతం సతీష్, మంగురపు శ్రీనివాస్,బర్ల రాజు, పుదరి రాజేశం,కుర్రి మహేష్,దుస సురేష్, సలుగం శ్రీకాంత్,గంగదరి రాజన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో దోమల నివారణకై స్ప్రే

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బంది ట్రాక్టర్ సహాయంతో దోమల నివారణకు సోడియం హైపోక్లోరైడ్ ద్రావణాన్ని గ్రామంలోని అన్ని వీధులలో స్ప్రే చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏస్ డీ ఇసాక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామప్రజలు దోమల నివారణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు.

## ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు పెన్నుల పంపిణీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని ఖాజీపుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంఏ రహీం పిజిహెచ్ఎం మార్గదర్శకత్వంలో ఎస్ఎస్‌సి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, విద్యార్థులు తమ పరీక్షలను సౌకర్యవంతంగా, సమర్థవంతంగా రాయడానికి సహాయపడటానికి అవసరమైన అన్ని సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏ రహీం విద్యార్థులు పరీక్షలకు కష్టపడి, నిజాయితీగా హాజరు కావాలని, వారి సామర్థ్యాల మేరకు ఉత్తమ ఫలితాలు రావాలని ప్రోత్సహించారు. పరీక్షలు కేవలం ఒక దశ మాత్రమేనని, వాటిలో విజయం వారి భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తుందని ఆయన విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బంది ఎంఏ లతీఫ్, ఎంఏ ఖతీబోద్దీన్ ఖలీద్, సమీయుద్దీన్, ఫహీం ఉద్దీన్ డాక్టర్ టి. శ్రీనివాసులు, సబీహా నాజ్, ఆర్. రాజ్‌కుమార్, షైస్తా సుల్తానా, అబ్దుల్ అజీజ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాలలో మరుగుదొడ్లు ప్రారంభం

**సూర్య మేడిపల్లి / బీమారం**



మండలంలోని వెంకట్రావుపేట్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మరుగుదొడ్లను బుధవారం రోజు తహసీల్దార్ గోలి రవికిరణ్ మేడిపల్లి బీమారం రెండు మండలాల ఎంపిడిఓలు పద్మజ, నీరజలతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్, ఈ సీ నవీన్, పాఠశాల హెడ్మాస్టర్ రవీందర్, సెక్రటరీ ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజిరెడ్డి, నాయకులు కొత్తపల్లి అజయ్,ఉత్కాం అజయ్,మారుతి గౌడ్‌లు ఆల్గొన్నారు.

## నిషేధిత చట్టాలపై మహిళలకు అవగాహన సదస్సు

**సూర్య పెగడపల్లి**



బాల్యవివాహాలు మానవ అక్రమ రవాణా నిషేధ చట్టాలపై జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం గ్రామ మహిళ సమాఖ్య సంఘాల అధ్యక్షులకు ఏపీఎం, డి సమత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ పేదరికంలో ఉన్న యువతి యువకులను బాల బాలికలను మాయ మాటలు చెప్పి ప్రలోభ పెట్టి మానవ అక్రమ రవాణా, శ్రమ దోపిడి, వ్యభిచారం, అవయవాల దోపిడి, ఇలాంటి నేరాలపై భారత న్యాయ సంహిత పలు నిషేధిత చట్టాలను రూపొందించిందని, ప్రలోభాలకు లొంగకుండా మోసపోకుండా, శిక్షణ పలు అంశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీసీలు మల్లేశం, ఎం ఎస్ ఏ రాము, వివోలు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ప్రమాదాల గురించి రైతులకు అవగాహన

**- డి ఈ గంగారం**

**సూర్య కోరుట్ల రూరల్**




పొలం బాట కార్యక్రమంలో భాగంగా కోరుట్ల రూరల్ సెక్షన్ పరిధిలోని మాదాపూర్ గ్రామంలో డిఈ గంగారం ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు,విద్యుత్ మోటార్లకు కెపాసిటర్ల వినియోగం వల్ల జరిగే లాభాలను ఆటోమేటిక్ స్టార్టర్ల వల్ల జరిగే నష్టాలను రైతులకు క్లుప్తంగా వివరించారు. రైతులు విద్యుత్తులో ఇలాంటి ప్రమాదాలు విశ్వవి కాలం దృష్ట్యా ట్రాన్సఫార్మర్ పేలి ప్రమాదం ఉందని ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని రైతులు అధైర్య పడవద్దు అని దిగి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజేశం, గ్రామ రైతులు విద్యుత్ శాఖ ఏడిఈ ఆంజనేయ రావు, ఏ ఈ భూక్య శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ దేవరాజు, లైన్మెన్ కుమారస్వామి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం

### - కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భారత దేశ చరిత్రలో ఎప్పుడు ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా కుల గణన చేపట్టి బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలలో కేటాయిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచి పెట్టుకున్నారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు చేయలేని ధైర్యం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అన్ని వర్గాలు అభినందిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వినూత్న ప్రజలకు లబ్ది పొందే



పథకాల వైపు భారత దేశమంతా చూస్తుంద న్నారు. బీసీ వర్గాలకు ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగనన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని బిసి వర్గాలు వెనుకబడిన వర్గాలు కావని వెన్నెముక వర్గాలేనన్నారు. రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. బీసీల రిజర్వేషన్ కోసం కృషి చేసిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ. నాయకులు బంగారి రమేష్ మాదాసి సతీష్ పోచాల సదానం దం, మొగిలి సదానందం, ఒరుగంటి కొమురయ్య గౌడ్, సబ్బని రాజ్యమల్లు, ఆరెల్లి రమేష్, ఎనగంటి రవి, గోలి సుధాకర్, రాణవేన క్రాంతి, ఎండి రహీం ,సాగర్ ,గోవర్ధన్, మధుకర్ ,తాండ్రసురేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం రాష్ట్ర బడ్జెట్

- ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర
- యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు - తెలంగాణ ప్రజలను మట్టేట ముంచిన బడ్జెట్
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తా మన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా, అందులో పేర్కొన్న అంశాల ను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు. ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ. 5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు. అందులో భాగంగా బడ్జెట్ లో రూ. 6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు, బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని, గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు. కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని, రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని, తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో



కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్దాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు. అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రానికి ముప్పని, రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్దాలను మానేసి, అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందన్నారు. అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, ఆటో డ్రైవర్లను, గిగ్ వర్కర్లను, మహిళలను, ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.

## ఉగాది పురస్కారాల ఎంట్రీలకు ఆహ్వానం

**సూర్య పాలకుర్తి**



జిల్లావ్యాప్తంగా ప్రతిభ కలిగిన యాదవ సోదరులను గుర్తించి వారికి ఉగాది పురస్కారాలను ఇవ్వాలని ఆలోచనతో ముందుకు సాగుతున్నట్లు ఉగాది పురస్కారాల కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య సమక్షంలో మండలంలోని బసంత నగర్ యాదవ సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ యాదవుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ఉగాది పురస్కారం ఇవ్వాలని ఆలోచనతో ఎంట్రీలకు ఆహ్వానం పలుకుతున్నట్లు వివరించారు. ఏదు విభాగాలలో నిష్ణాతులను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని ఉగాది రోజున పెద్దపెల్లి మండలం రాఘవపూర్ లో జరిగే సమావేశంలో ఎంపికైన వారిని అవార్డుతో సత్కరించడం జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈనెల 23 మూడు నుండి ఎంట్రీలు స్వీకరించడం జరుగుతుందని 25 తారీఖున స్క్రీనింగ్ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ సోదరులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానికయాదవ సంఘం నాయకులు తువ్వ సతీష్ యాదవ్ అట్ల శ్రీనివాస్ యాదవ్ ఆవుల లక్ష్మయ్య యాదవ్ తోపాటు పలువురు యాదవ సంఘం యువజన నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**సూర్య పాలకుర్తి**



రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపుకు సంబంధించిన బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై మండలంలోని కాంగ్రెస్ నాయకు లు బుధవారం సంబరాలు నిర్వహించి తమ సంతోషం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ రహదారి పైన టపాసులు పేల్చి స్వీట్లు పంచారు అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో బయ్యపు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు తీసుకురావడం అందరికీ మేలు జరుగుతుందని అన్నారు.. చాలా సంవత్సరాల తర్వాత బీసీలకు గుర్తింపు వచ్చే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగు వేసిందని ఆయన అన్నారు. ఈ బిల్లు తీసుకురావటంలో తమదైన పాత్ర పోషించిన మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ కు ధన్యవాదాలు వ్యక్తం చేశారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో మండలంలోని బీసీలకు కొత్త ఊపిరి వచ్చినట్లైందని త్వరలో జరగనున్న అన్ని ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ నాయకత్వం మరింత బలపడుతుందని మనోహర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమావేశంలో కొత్తపల్లె మాజీ సర్పంచ్ మల్లెత్తుల శ్రీనివాస్ తదితరులు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిపవేణి శ్రీనివాస్, మానాల ప్రభాకర్ ఎర్రం హరినాథ్ రెడ్డి శ్రీపతి సురేష్ మంచినీళ్ల భాస్కర్, మేడం బాపు గుండా సందీప్, తోట ప్రశాంత్, కుమారస్వామి తదితరులు హాజరయ్యారు.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వ శ్రీరాంపూర్, మండల కేంద్రాలల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అలాగే మంత్రివర్గానికి బుధవారం కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బాణసంచా పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పలు మండలాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంద జిల్లా పరిషత్ హైస్కూల్ ను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం ఆరెంద గ్రామంలో లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా విద్యాధికారి డి మాధవి సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల గురించి పలు సూచనలు చేశారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని సూచించారు పరీక్ష సమయంలో ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని,తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానో ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య ఎలిగేడు**



తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత మరియు 42 శాతం బీ సీ రిజర్వేషన్ల బిల్లులకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు బుధవారం రోజున ఎలిగేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ సంఘం నాయకులు, ఎస్సీ సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపిన అనంతరం బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ బిల్లుల కోసం ఎంతకైనా తెగిస్తాం

## - మాజీ సర్పంచుల హెచ్చరిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉండటాన్ని తీవ్రంగా ఖండిస్తూ, తమ న్యాయమైన హక్కుల కోసం ఎంతకైనా తెగిస్తామని మాజీ సర్పంచులు హెచ్చరించారు. బిల్లుల విడుదల కోసం శాంతి యుతంగా నిరసన తెలపాలనుకుంటే, అర్ధరాత్రి ఇళ్లలో నుంచి పోలీస్ స్టేషన్లకు తరలించటం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని మండి పడ్డారు. ఈ మేరకు బుధవారం నగరంలోని ఫిలిం భవన్లో మాజీ సర్పంచుల ఐక్యవేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం మాట్లాడుతూ, ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, మా సమస్యలను గాలికొదిలేసింది. గతంలో ఇందిరా పార్కు వద్ద మా పోరాటానికి అప్పటి ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి మద్దతు ప్రకటించి, కాంగ్రెస్



అధికారంలోకి రాగానే బిల్లులన్నీ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క ఇచ్చిన హామీలు అమలు కాకుండా బుట్టదాఖలు అయ్యాయి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టిన మాజీ సర్పం చులు, గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రాత్రింబవళ్లు శ్రమించాం. ఇప్పుడు వాటి బిల్లుల కోసం అర్ధరాత్రి ఇంట్లోంచి లాగి అరెస్టులు చేయటం ప్రజాస్వామ్యంలో ఏమిటి అంటూ ప్రశ్నించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రసా యిలో పర్యటనలు చేపడితే, తమ సమస్యల్ని చెప్పుకోవడానికి ప్రయత్నించినా, పోలీసులు అడ్డుకోవటం తీవ్రమైన దమనకాండ అని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే లోగా పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోతే, గ్రామాల్లో అధికార పార్టీ నేతల ప్రవేశాన్ని అడ్డుకుంటామని, అవసరమైతే ఆత్మహత్యలకు కూడా వెనుకాడబోమని మాజీ సర్పంచులు స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం అన్ని పార్టీలు, ఎమ్మెల్యేల సహకారంతో పనిచేశాం. కానీ ఇప్పుడు ప్రభుత్వ వైఖరి అమానుషం. పోలీసులే అస్థిరత సృష్టిస్తూ, మాజీ సర్పంచులపై అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తుండటం శోచనీయమని నేతలు మండిపడ్డారు. ఈ సమా వేశంలో పంజాల జగన్ మోహన్ గౌడ్, మేడి అంజయ్య, మేదినేని నవీన్ రావు, కంకణాల విజేందర్ రెడ్డి, సిరిమల్ల మేఘరాజు, సురేందర్, గంగాధర్, ఆదిముల్లు, రామకృష్ణ, సమ్మయ్య, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం పన్ను వసూలులో హుజురాబాద్ మున్సిపాలిటికి స్థానం

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలోని 143 మున్సిపాలిటిలలో 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసి హుజురాబాద్ మున్సి పాలిటి స్థానం పొందిందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య తెలిపారు. బుధవారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం హుజురాబాద్ మున్సిపాలిటి పన్ను వసూలులో 25వ స్థానంలో ఉండేదని అన్నారు. ఎలాగైనా హుజురాబాద్ మున్సిపాలిటిలో 100 శాతం పన్ను వసూలు చేసి రాష్ట్రంలో రికార్డు సాధించాలనే ఉద్దేశంతో మున్సిపాలిటిలోని ఉద్యోగులు, వార్డ్ ఆఫీసర్లు అందరూ కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా గత 15



రోజుల క్రితం రాష్ట్రంలో రెండో స్థానం తిరిగి అదే ఉత్సాహంతో ఉద్యోగులంతా కలిసి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేశామని అన్నారు. మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో 8917 నివాసా లకు గాను రూ.2 కోట్ల 64 లక్షలు వసూళ్ళు అయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల ద్వారా, పోలీస్ శాఖ నుండి రూ.5 లక్షల 41 వేలు, కోర్టు బిల్డింగ్ల ద్వారా రూ.3 లక్షల 80 వేలు, ఎంపిడివో కార్యాలయం ద్వారా రూ.1 లక్ష 18 వేలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రూ.1 లక్ష 18 వేల చెల్లింపులు జరిగాయి. వంద శాతం పన్నులు వసూళ్ళు జరిగిందున 15 వ ఆర్థిక సంఘం నుండి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు సత్వరమే వచ్చే అవకాశం ఉందని అన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటికి రాష్ట్రంలో ప్రత్యేక స్థానం తీసుకుని వచ్చిన సిబ్బందిని ఘనంగా సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, వార్డు ఆఫీసర్లు, సానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# జన రంజక బడ్జెట్...

## - ఆరు గ్యారెంటీలు అమలుకు భారీ నిధులు - కేటాయించడం కాంగ్రెస్ పని తీరుకు నిదర్శనం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ శాసనసభలో 3,04,965 కోట్లతో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ జనరంజకంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలకు సకల జనులకు ఉపయోగపడేలా రూపొందించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున 3 లక్షల కోట్లతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ను రూపొ దించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోనే అత్యుత్తమైన బడ్జెట్ అని పేర్కొ న్నారు. దశాబ్ద కాలం పాలన వ్యవస్థలో విధ్వంసం, ఆర్థిక అరాచకత్వం సాగిన క్రమంలో దీర్ఘకాలిక



లక్ష్యాలను దృష్టిలో మంచి బడ్జెట్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం రూపొందించింద ని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి జోడు గుర్రాల తరహాలో పరిపాలనను ప్రభు త్వం పరుగులు పెట్టిస్తున్నదని పేర్కొన్నా రు. ఈ సారి బడ్జెట్లో ప్రధానంగా ఎస్సీ సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమానికి పెద్ద ఎత్తున బడ్జెట్లో నిధులు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం, మరుసటి రోజే దళితుల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం దేశ చరిత్రలో నూతన అధ్యాయ నమని పేర్కొన్నారు. దళితులకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. ఎస్సీల సంక్షేమా నికి రూ.40,232 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖకు రూ.31,605 కోట్లు, వ్యవసాయ రంగా నికి 24,439 కోట్లు, విద్యాశాఖకు 23,108 కోట్లు కేటాయించడం అభినందనీయమని రాజేందర్ రావు తెలిపారు.

## తై బజార్ వేలం ద్వారా 16.40 లక్షలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్లో తై బజార్ బహిరంగ వేలం ద్వారా 16.40 లక్షల రూపాయలు వేలం పాట ద్వారా నిధులు వచ్చినట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య తెలిపారు. బహిరంగ వేలంలో 5 గురు వ్యక్తులు పాల్గొనగా రామకృష్ణ అనే అతనికి వేలం ద్వారా పాటలో తైబజార్ను చేజిక్కించుకున్నారని అన్నారు. గత సంవత్సరం రూ. 15 లక్షల 55 వేలు రాగా ఈ సంవత్సరము రూ. 16 లక్షల 40 వేలు వచ్చాయని తెలిపారు.

## ముత్యాల తలంబ్రాలు బుకింగ్ చేసుకున్న కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ని టిఎస్ ఆర్టిసి లాజిస్టిక్ మేనేజర్ రామా రావు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రాజు కలెక్టర్ కార్యాల యంలో కలిసి శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు బుకింగ్ చేయించినారు.



## రెయిలింగ్ తొలగించి రోడ్డు నిర్మించిన దృశ్యం

**- రహదారి రెయిలింగ్ ధ్వంసం**

**సూర్య కరీంనగర్ టౌన్**



నగరంలో భూకబ్జాదారుల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ, వాటికి దర్జాగా దారులు ఏర్పాటు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఆక్రమణలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టింపులేనట్లుగా అధికా రులు వ్యవహరిస్తున్నారని పట్టేదారులు మండిపడుతున్నారు. నగర శివారు లోని ఆటోనగర్ ప్రాంతంలో బైపాస్ రోడ్డును ఆనుకుని ఉన్న సర్వేనెం.122 లో కొంత భూమిని కబ్జా పెట్టిన ఓ వ్యక్తి, రాష్ట్ర రహదారికి రక్షణగా ఉన్న ఐరన్ రెయిలింగ్ ధ్వంసం చేసి, కబ్జా స్థలానికి దారి ఏర్పాటు చేసుకు న్నాడు. ఇదేంటని ప్రశ్నిస్తే తమపైనే భౌతిక దాడులకు పాల్పడుతున్నట్లు పట్టేదారు తీపిరెడ్డి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి రెయి లింగ్ ధ్వంసంపై ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రభుత్వ ఆస్తి ధ్వంసం చేసిన సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో పదవ తరగతి విద్యోల్కు వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి.



పాఠశాల చైర్మెన్ బి. రమణరావు జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా జీవితంలో ఉన్నతస్థాయిని చేరుకోవాలంటే ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కో వలసి ఉంటుందని అన్నారు. మానవ సంబంధ బాంధవ్యాలు చాలా ముఖ్య మని, అందరికి ఆరోగ్యం పట్ల అవగాహనతో మంచి అలవాట్లతో మెదలా లని తెలిపారు. ఈ సంవత్సరం పదవతరగతి విద్యార్థులు త్వరలో రాయ బోవు పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని కాంక్షించారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి చక్కని స్థానంలో నిలవాలని కోరుకున్నారు. విద్యార్థులు కూడా తమ పాఠశాల అనుభవాలను, అనుభూతులను చక్కగా పంచుకున్నారు. చివరిగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## నిరుపేద మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని నిరుపేద



కుటుంబానికి చెందిన ఊర మొండమ్మ గత పది రోజుల క్రితం అనారో గ్యంతో మరణించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు బుధవారం తన దశదిన కర్మ సందర్భంగా 50 కిలోల బియ్యాన్ని వారి కుమారులు ఊర తిరుపతి, ఊర శంకర్లకు అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, సలహాదా రులు లోకిని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్, గంధం లక్ష్మణ్, గంధం మోహన్, పర్లం రాము, పూదరి రాజేష్, గంధం రమేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**సూర్య, ఇల్లందకుంట**

అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో ఏప్రిల్ 4 నుండి 15 వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో



భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమితో పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాలు ముఖ్యంగా స్వామి వారి కళ్యాణం జరిగే ప్రదేశం, అన్నదాన ప్రదేశం, క్యూలైన్, చలువ పందిళ్ళ ఏర్పాట్లు, ఎల్ఈడి స్క్రీన్లు తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామి వారి కళ్యాణాన్ని కనులారా తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా సకల సదుపాయాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురా బాద్ ఆర్.డి.ఓ రమేష్ బాబు, ఏసీపీ శ్రీనివాస్ జి, తహసిల్దార్ రాణి, రూరల్ సీఐ కిషోర్, ఎస్సై రాజ్ కుమార్, ఆర్ఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జయన్న ఫౌండేషన్ సేవలు అందరికి స్ఫూర్తిదాయకం

## - పేద ఎస్.ఎస్.సి విద్యార్థులకు 1.70 లక్షల సాయం

**సూర్య, హుజురాబాద్**



నేటి యాంత్రిక సమాజంలో మనుషుల మధ్య సంబంధాలు కరువై, ఆర్థిక సంబంధాలు పెరిగిన సమయంలో ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన ఉన్నవారే కరువయ్యారు... ఇలాంటి రోజుల్లో డబ్బు లేక ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి చదువుకోలేని దీనస్థితిలో ఉండి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడానికి పరీక్షా కేంద్రానికి వెళ్లడానికి డబ్బులు లేక ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను జయన్న ఫౌండేషన్ అధినేతలు ముందుకు రావడం వారి సహృదయతను చాటుకున్నారు. వివరాలలోకి వెళితే.... హుజురాబాద్ మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే 244 మంది నిరుపేద బాల, బాలికలకు ఉచితంగా పరీక్ష ప్యాడులు, పెన్నులు ఇవ్వడమే కాకుండా పరీక్షలు రాసే ఏడు రోజులకు గాను రోజుకు ఒక%శీ%టికి 100 రూపాయల చొప్పున 700 రూపాయల ఆర్థిక సహాయం జయన్న ఫౌండేషన్ అధినేతలు, సింగాపూర్ మాజీ సభ్యులు గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డి లు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా బుధవారం హుజురాబాద్ పట్టణంలోని బాలికల పాఠశాలలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థు లకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య మాట్లాడుతూ... సమాజంలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలైనా నిరుపేద ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల భవిష్యత్తు కోసం జయన్న ఫౌండే షన్ ఆర్థికంగా చేయూతనివ్వడం నిజంగా అభినంద నీయ మన్నారు. మండలంలోని 244 మంది విద్యార్థులకు గాను 1,70,800 రూపాయలను అందించడం ప్రశంసనీయమని అన్నారు. హుజురాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాల, బాలికలకు పరీక్షల సమయంలో పరీక్షా కేంద్రానికి వెళ్లడానికి రోజు వారి ఖర్చు కోసం రోజుకు వంద రూపాయల చొప్పున ప్రతి ఒక్కరికి 700 రూపాయలు అందించడం నిజంగా గొప్ప విషయమని అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ... పేదలకు ఆర్థికంగా చేయూతని వ్వడానికి ముందుకు వచ్చిన జయన్న ఫౌండేషన్ అధినేతలు గుడిపాటి సరిత, జైపాల్ రెడ్డిలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. ప్రదీప్ కుమార్, హెచ్ఎం బొరగాల తిరుమల, రామ స్వామి, వేల్పుల రత్నం, స్వామి రావు, ఈశ్వర్ రెడ్డి, ఆసియా, కైరునిసా, దండ రాజిరెడ్డి, సంజీవయ్య, మారుతి ప్రసాద్, రోజా, రాములు, ఖాలీద్ హుస్సేన్, ఇమ్మడి దయాకర్ పాల్గొన్నారు.

### ఉత్సాహాన్ని ఇచ్చింది..... స్పందన

పదో తరగతి పరీక్ష కేంద్రానికి వెళ్లడం కోసం, ఇతర ఖర్చుల కోసం 700 రూపాయలు అందించడం సంతోషమని, మాపై నమ్మకం ఉంచి డబ్బులు ఇచ్చినందుకు ర్యాంకు తెచ్చుకో వాలని ఉత్సాహం వచ్చిందని హుజురాబాద్ కు చెందిన చీకటి స్పందన అన్నారు.

# విద్యార్థి దశలో అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## "యువజనోత్సవం" లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**




విద్యార్థి దశలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని పలు రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవం కార్యక్రమం తిమ్మాపూర్ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థి దశలో స్వేచ్ఛ, అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ దశలోనే చదువుతోపాటు సమాజ సేవను అలవర్చు కోవాలని సూచించారు. విద్యార్థులు వాలంటీర్లుగా, లీడర్లుగా సేవలు అందించడం కూడా ముఖ్యమేనని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ వెంకట రాంబాబు మాట్లాడుతూ జిల్లా స్థాయి యువజనోత్సవంలో భాగంగా 350 మంది విద్యార్థులకు వివిధ రకాల నైపుణ్యాల్లో పోటీ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాస్థాయి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామని అన్నారు. అనంతరం చిత్రలేఖనం, కవిత్వం వంటి వివిధ రంగాల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలుచట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయిఈ కార్యక్రమంలో వాగేశ్వరి విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాస్, ప్రకాశ్ రెడ్డి, సాయినాథ్ పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి

**- మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి**

**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి**

**- మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య మంథని**



వరంగల్-మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ రహదారి ప్యాకేజీ1లో భాగంగా మంథని మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతి పాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందు బాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన జి. మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలుచేపట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య,రాయికల్**



జిల్లా వ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. రాయికల్,సారంగాపూర్ మండలాల్లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ విస్తృతంగా పర్యటించారు. రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాం ులో,సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్న పనులు అన్నిటిని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారు లకు తెలిపారు. అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి. అలాగే సారంగాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు విడుదల పట్ల అలసత్వం వహించకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. వీరి వెంట ఆర్డీవో మధుసూదన్, పంచాయతీరాజ్ డిఈ మిలిందు, తహసిల్దార్ ఎం ఏ ఖయ్యూం, ఎంపీఓ సుష్మ,పంచాయతీరాజ్ ఏ. ఈ. ప్రసాద్,సంబంధిత అధికారులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జైలును సందర్శించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారంనాడు కరీంనగర్ జైలును సందర్శించారు. జైలు సెక్యూరిటీని పరిశీలించారు. జైలులో ఉన్న పరిశ్రమలను, అందులో ఉత్పత్తి అవుతున్న స్టీల్ ఫర్నిచర్ , అగరుబత్తిల తయారీ కేంద్రం, ఫినాయిల్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జైలులో ఖైదీల కొరకు ఏర్పాటు చేయబడిన వంటశాల, క్యాంటీన్ , ఫోన్ సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన రూము, ములాఖత్ రూము, లైబ్రరీ, ఖైదీలు వుండే బ్యారక్ గదులు , ఆసుపత్రి , మహిళా జైలులను సందర్శించారు. ఈ సందర్బంగా ఖైదీలతో వారు మాట్లాడారు వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులతో సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరును గూర్చి ఆరాదీశారు. జైలును పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు , పెట్రోల్ బంక్ ద్వారా ప్రజలకు సమర్ధవంతంగా సేవలందిస్తున్నందుకు జైలు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి . విజయ డేని,జిల్లా జైలు మెడికల్ అధికారి వేణుగోపాల్, జైలర్ బి రమేష్ డిప్యూటీ జైలర్లు శ్రీనివాస రెడ్డి , సుధాకర్ రెడ్డి , రమేష్ , అజయ్ చారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవార్ల దయతో గెలిచా.. కరీంనగర్ కు రుణపడి ఉంటా

**- పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి**

**- బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని, కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యక ర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు , పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతా నని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తాన న్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజమాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంది రిజర్వాయర్ లో తగ్గిన నీటిమట్టం

-రైతుల ఆందోళన -రైతులకు బి ఆర్ ఎస్ మద్దతు

**సూర్య ధర్మారం**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది రిజర్వాయర్ లో గణనీయంగా నీటిమట్టం తగ్గిపోవడంతో తమ పంటలు ఎండిపోతాయని బుధవారం రిజర్వాయర్ కి అనుబంధంగా ఉన్న ఎల్లంపల్లి పంపు హౌస్ వద్ద బుధవారం నాడు రైతులు నిరసనకు దిగారు. రిజర్వాయర్ లో తగిన నీటిమట్టం నిలువ చేసిన తర్వాతే నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని తరలించాలని రైతుల డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రైతుల ఆందోళనతో అప్రమత్తమైన ఎల్లంపల్లి ప్రాజెక్టు అధికారులు ఇదివరకు ఒక మోటర్ ద్వారా నీటిని ఎత్తిపోస్తు ండగా వేమునూర్ లో మరో మోటర్ ని ఆన్ చేశారు.వివరాలలోకి వెలితే.. నంది రిజర్వాయర్ కింద నంది మేడారం, గోపాల్ రావు పేట, శాయంపేట గ్రామాల్లో రైతులు సుమారు 650 ఎకరాలలో యాసంగి సీజన్లో వరి పొలాలు సాగు చేశారు. ఈ పొలాలకు ఈ రిజర్వాయర్ ప్రధాన ఆధారం. ఈ రిజర్వాయర్ ద్వారానే హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఆయకట్టుకు నీటి సరఫరా అవుతుంది. ఈ రిజర్వాయర్ నుంచి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్



రిజర్వాయర్ కు గత మూడు నెలల నుంచి ఎల్లంపల్లి పైప్ లైన్ ద్వారా నీటిని తరలిస్తు న్నారు.నెల రోజుల నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టుకు అనుబంధంగా ఉన్న వేమునూరు ఎల్లంపల్లి పంప్ హౌస్ నుంచి ఒక మోటర్ ను ఆన్ చేసి 247 క్యూసెక్కుల చొప్పున నీటిని నంది రిజర్వాయర్ లోకి పంపింగ్ చేస్తూ అదే పరిమా ణంలో నారాయణపూర్ రిజర్వాయర్ కు తరలిస్తు న్నారు. అటువైపు నారాయణపూర్ రిజర్వాయర్ కు, ఇటు నంది రిజర్వాయర్ కింద ఉన్న వరి పొలాలకు నీటి సరఫరా నిరంతరంగా జరగడ ంతో రిజర్వాయర్ ల్ నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయింది. ఈ రిజర్వాయర్ గరిష్ఠ నీటిమట్టం 233 మీటర్ల సామర్థ్యం కాగా ప్రస్తుతం 226 మీటర్ల నీటి మట్టానికి పడిపోయింది. దీంతో రిజర్వాయర్ లో ఉన్న నీటి గడ్డలు బయటకు తేలాయి. రిజర్వాయర్ లో నీటి నీటిమట్టం తగ్గడంతో ఆందోళన చెందిన నంది మేడారం గ్రామ రైతులు నంది రిజర్వాయర్ కు అనుబంధ ంగా ఉన్న ఎల్లంపల్లి పంప్ హౌస్ వద్ద ఆందోళనకు దిగగా వారికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షులు మిట్ట తిరుపతి, మాజీ ఎంపీటీసీ బొడ్డు రామన్న, సీనియర్ నాయకులు మిట్ట భరత్ కుమార్ సంఘీభావం తెలిపారు. రైతులు ఎల్లంపల్లి ప్రాజెక్టు అధికారు లతో ఫోన్లో మాట్లాడారు. నంది రిజర్వాయర్లో సరిపడా నీటిని నిల్వ చేయాలని ఇక్కడ నీటిని నారాయణపూర్ రిజర్వాయర్ కు తరలించవద్దని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నారాయణపూర్ రిజర్వాయర్ కు అక్కడి పొలాల కు నేటి సరఫరా జరుగుతుందని అధికారులు వివరిస్తూ మరొక మోటర్ ద్వారా రిజర్వాయర్లో నీటిని నింపుతామని అధికారులు హామీ ఇచ్చారు. దీంతో మధ్యాహ్నం వేమునూరులోని ఎల్లంపల్లి పంప్ హౌస్ నుంచి మరో మోటర్ ఆన్ చేసినట్లు అధికారులు తెలిపారు. సాయంత్రం వరకు రెండు మోటర్ల ద్వారా నీరు నంది రిజర్వాయర్ లోకి పంపిణీ జరుగుతుందని వారు వివరించారు.

# 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

రామగుండం నియోజకవర్గం 8ఇంక్లైన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరిగింది డప్పు కళాకారుల బృందంతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ భారత్ జూడో యాత్ర ద్వారా దేశంలో ఉన్న బలహీన వర్గాల ఆర్థిక రాజకీయ స్థితిగతులను అధ్యయ నం చేసిన రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే అంశాన్ని నిన్న అసెంబ్లీలో తీర్మాని ంచడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బిటీ శాఖ శాసనసభ వ్యవ హారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బీసీ



సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు బీసీ వర్గాల రాజ్ ఠాగూర్ ధన్యవాదాలు దశాబ్దాల కాలంగా ఉన్నటువంటి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసెంబ్లీలో తీర్మానించడం మిగతా వర్గాలకు కూడా న్యాయం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తదని ప్రతి ఒక్క వర్గానికి బహుజన అందరికి అండగా కాంగ్రెస్ పార్టీ నిరుస్తుందని బలహీనవర్గాలకు అండగా అనుని త్యం కాంగ్రెస్ పార్టీ అని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఒక్కొక్క హామీని నెరవేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి శాసనస భ్యులకు పార్టీ నాయకత్వానికి బీసీ వర్గాల పక్షాన ధన్యవాదాలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడి , Intuc ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, స్థానిక సర్పంచ్ చల్ల సాధానందం, జిల్లా ప్రధానకార్యదర్శి దుర్గ ప్రసాద, సీనియర్ నాయకులు మల్లికార్జున్, యాదగిరి తిరుపతి మెరుగు రాజేషం, కిసాన్, అనుము రాములు, తిరుపతి రెడ్డి, సాగర్, సరయ, నాయక, ఇరికి మహేష్, మహిళా అధ్యక్షురాలు సునీత, బారతి, కళావతి, అజయ్, మాజీ కార్పొరేటర్ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

-ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య సెంటినరీ కాలనీ**



పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. బుధవారం సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మాట్లాడుతూ సెక్టార్-3 పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు శుక్రవారం నుంచి జరిగే పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నానని, సింగరేణి పాఠశాల పేరును నిలబెట్టాలని విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎం.రాముడు, పాఠశాల కరస్పాండెంట్, డీజీఎం పర్సనల్ ఎస్. అనిల్ కుమార్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సివిల్ డీజీఎం ధనుంజయ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు తో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతలో ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతిని పెంపొందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా సుమారు ఐదు లక్షల నిరుద్యోగ యువతకు 6000 కోట్ల రాయితీ రుణాలు ఇవ్వనున్నారు. ఒక్కో లబ్ధిదారునికి సుమారుగా నాలుగు లక్షల రూపాయల వరకు రాయితీ రుణం ఈ పథకం ద్వారా లభించే అవకాశం ఉంది.. ఇందుకోసం దరఖాస్తులను ఏప్రిల్ 5వ తేదీ వరకు సమర్పించాలని పెద్దపల్లి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి బుధవారం తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్ లతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువత ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew. cgg. gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సీఎంపిఎఫ్ చిట్టీలను వెంటనే ఇవ్వాలి

-ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులకు హై పవర్ వేతనాలు, సీఎంపిఎఫ్ చిట్టీలు వెంటనే ఇవ్వాలని, నర్సరీ కార్మికులకు చట్టబద్ధ హక్కులు అమలు చేయాల ని ఆర్జీ-2 జిఎం కార్యాలయం ముందు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు) ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సింగరేణి పర్సనల్ అధికారి అనిల్ కి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమకు మూడు సంవత్సరాల నుండి రావలసిన సీఎంపిఎఫ్ చిట్టీలను తక్షణమే యాజమాన్యం కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుడు ఒక్కరోజు పనికి రాకపోతే అతను చేసిన వేతనం నుంచి 720/- రూపాయలు రికవరీ చేయడం వల్ల కార్మికుడు ఆర్థికంగా నష్టపోవడం జరుగుతున్నదని, అదే విధంగా టెండర్ కాలపరిమితి ముగిసిన టెండర్లను సింగరేణి యాజమాన్యం తిరిగి పిలిచిన వాటిని టెండర్లను వేయకుండా కాంట్రాక్టర్లు నిరాకరించడం వల్ల చాలా మంది కార్మికులు ఉపాధి లేక ఇంటి వద్దనే ఉంటున్నారని, ఉదాహరణకు ఆర్జీ-3 ఏరియాలో ఇలాంటి పరిస్థితి ఉన్నది కాబట్టి సింగరేణి యాజమా న్యం తీసుకువచ్చిన ఈ సర్క్యూలర్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా నర్సరీ లో పనిచేస్తున్న కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇవ్వడం ఎలాంటి చట్టబద్ధ హక్కులు అమలు కాకపోవడం లాంటి అంశాల పై పలుదపాల ఆందోళన చేయడం జరిగిందన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు సీఎంపిఎఫ్, బోనస్,వైద్యం, చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.నరేష్, బి.అశోక్,నాయకులు డి బుచ్చమ్మ, వి.రాజ నర్స్,శారద, నిర్మల, మేరీ, బండ పద్మ, కాంతయ్య ,పోచయ్య, గట్టయ్య, సమ్మక్క, మల్లయ్య, సమ్మయ్య, నారాయణ. జీ పద్మ,జీ లక్ష్మి,వేముల రమేష్, శాంతమ్మ, కే.రాజేశ్వరి,ఆర్.మనమ్మ, దేశాయి నాయక్, రాజేశం,ఈ.మల్లేశం, బి.ఎల్లక్క, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంది

**సూర్య సెంటినరీ కాలనీ**



ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కరస్పాండెంట్ శ్యాంసుందర్ అన్నారు. సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ముగించుకున్న విద్యార్థులు పదో తరగతి పరీక్షలు చక్కగా రాసి సింగరేణి హైస్కూల్ కు మరియు కుటుంబాలకు మంచి ఫలితాలను అందజేయాలని ఆశించారు. అలాగే ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ పురుషోత్తం టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది, 9వ తరగతి 2026 బ్యాచ్.. పదవ తరగతి 2025 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం లో చలివేంద్రం ఏర్పాటు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం స్థానిక తహసీల్దార్ ఎం డి వకీల్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలు తీవ్రంగా ఉండడం తో కార్యాలయానికి వచ్చేవారికోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వరలక్ష్మి, నవీన్ రావు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారానికే 'పోలీస్ దర్బార్'

**- విధుల్లో నిర్లక్ష్యం వద్దు - అందరం కలిసి సమన్వయంతో పని చేద్దాం**
**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు తెలుసుకునేందుకు పోలీస్ దర్బార్ నిర్వహించడం జరుగుతుందని రామ గుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి కమీష నరేట్ హెడ్ క్వార్టర్స్‌లో ఏఆర్ పోలీసు సిబ్బందికి "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని వారు చెప్పిన సమస్యలను పరిష్కరి స్తానని సీపీ హామీ ఇచ్చారు. ఏలాంటి సమస్య ఉన్నా దర్బార్ లో నిర్మొహమాటంగా చెప్పాలని, ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా తనను కలిసి చెప్పవచ్చు అని సిబ్బందికి చెప్పారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ మనమందరం ఒక కుటుం బం.. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్దంగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి రామగుండం కమిషనరేట్‌కి, తెలంగాణ పోలిస్ కు మంచిపేరు తీసుకురావాలని



అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తనతో విధులు నిర్వర్తించి నప్పుడు అధికా రులు వెంట ఉంటారని అన్నారు. చెడు వ్యసనా లకు, చెడు స్నేహాలకు అలవాట్లకు గురికావద్దని, విధుల్లో నిర్లక్ష్యం వహించినా, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని సీపీ హెచ్చరిం చారు. పోలీస్ శాఖ, యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని చెప్పారు. వ్యక్తిగత కారణా లతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమా దకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కార ణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుందని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలోలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు కుటుంబ గురించి ఆలోచించు కోవాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది, అధికారులు, వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘ వేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, వామన మూర్తి, సంపత్, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ పాలనను గాలికి వదిలేసింది..?

**- ప్రభుత్వ పథకాలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు కావడం లేదు - బోయినిపల్లి ప్రవీణ్ రావు**

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ ప్రభుత్వం పాలను గాలికి వదిలేసిందని, ఏ ఒక్క ప్రభుత్వ పథకం సక్రమంగా అమలు కావడం లేదని, జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టంగా తీర్పునిచ్చారని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు అన్నారు. వీణవంక మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలంలో బిజెపికి రాబోయే స్థానిక సంస్థల కోసం పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. గ్రామాల్లో



సమస్యలు రాజ్యమేలుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. గ్రామ పాలన వ్యవస్థ కుంటు పడిందని అన్నారు. పథకాలను అమలు కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని ఆయన విమర్శించారు. రైతు రుణమాఫీని విడతల వారీగా అమలు చేశారని, కానీ ఇప్పటికీ చాలా మంది తమకు రుణమాఫీ కాలేదని, రైతు భరోసా పరిస్థితి కూడా అంతేనన్నారు. అలాగే తెలంగా ణలో బిసిల సంఖ్య 52 శాతం అనే అంచనా ఉంటే, కులగణన తర్వాత ఈ సంఖ్య 42 శాతం అని ప్రభుత్వం తేల్చిందని అన్నారు. ప్రపంచం లోనే ఎక్కడా లేని విధంగా హిందూ బిసిలు, మైనార్టీ బిసి లని కుల గణన ద్వారా రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందన్నారు. అసలు కులగననే ఓ పెద్ద బోగస్ ప్రక్రియ అని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో విసిగిపోయి ఉన్నారని, బిజెపి వైపు ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, మాజీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, ముత్యాల రవీందర్, దాసరి భాస్కర్, గొడుగు వినోద్, గోపి, హరీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం... ఛారిత్రాత్మక నిర్ణయం...

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్**

**సూర్య,రాయికల్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ ఆమోదం కల్పిస్తూ అసెంబ్లీ లో బిల్లు ప్రవేశ పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్ర హం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాల వేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వ హించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయా లకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.తమిళనాడులో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్‌లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు.పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు,విద్య,ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు.అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లు ప్రవేశ పెట్టడం చారిత్రాత్మక మనీ,తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్, షాకీర్, మసూద్,మురళి,మోబిన్,రామ్ రెడ్డి, గోపాల్, భూమా గౌడ్,బత్తిని నాగరాజ్, రాజేష్, బాపురపు రాజీవ్,గుమ్మడి సంతోష్, సాయి కుమార్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంబరాలు

**సూర్య, వీణవంక**

కల్వల చెరువు కింద దాదాపు 8 గ్రామాల రైతులు ఆధారం చేసుకొని వరి సాగు చేయడం జరుగుతుంది. కానీ ఎండలు ముదరడంతో దిగవనున్న చెక్ డ్యాం లో పూర్తిగా నీరు లేకపోవడంతో చేతికి వచ్చిన వరి పంట పూర్తిగా ఎండి రైతు నష్టాల పాలవుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి ద్వారా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల



ప్రణవ్ బాబుకి మండల రైతులందరూ వారి గోడు వినిపించడంతో తక్షణమే స్పందించి ఎస్ఆర్ఎస్పీ అధికారులతో మాట్లాడి కాల్వ ద్వారా కల్వల చెరువు నింపి దిగువనున్న చెక్ డ్యాంలు నీటిని విడుదల చేశారు. చెక్ డ్యామ్‌లు కళ కళలడుతుండంతో రైతులు సంతోషంతో అడగానే నీరిచ్చిన ప్రణవ్ బాబుని అపర భగీరథుడు అని సంబోధిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహిం చారు.డప్పు చప్పుళ్ళు, పంబాల పూజారులు డోలు వాయిద్యాలతో మహిళ లు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. ఆలయానికి చేరుకుని బోనాలు నైవే ధ్యంగా సమర్పించారు. ఈ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి వీరస్వామికి సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ కార్యాల యంలో పనిచేస్తున్న ఫిట్టర్ అందె వీరస్వామి ని బుధవారం కమిష నర్ కే.సమ్మయ్య



శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వీరస్వామి తన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అందరికి తలలో నాలుకల ఉన్నాడని, ఎలాంటి నీటి సమస్య హుజురాబాద్ పట్టణంలో వచ్చిన పరిష్కరించడంలో మంచి పేరు తెచ్చుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ సాంబరాజు, వినయ్, జవా నులు ప్రతాప రాజు, రమేష్, పలువురు వార్డు అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బైక్ ర్యాలీ

**సూర్య-కథలాపూర్**



మండలంలోని కలిగోట గ్రామం నుండి మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుదవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. అసెంబ్లీ లో బిసిపి ఆమోదించి ఎస్సీ వర్గీకరణ చేయడంతో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఆనం తరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా తెలంగాణ లో ఎస్సి వర్గీకరణ చేస్తామని చెప్పి మాట నిలుపుకున్నారని, అలాగే బిసి బిల్లు ఆమోదం చేసి బడుగు బలహీనవర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరోసారి నిరూపిం చారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాయితీ నాగరాజు, అజీమ్, కల్లెడ గంగాధర్, ధనంజయ రెడ్డి, వెగ్యారపు శ్రీహరి, పులి హరి ప్రసాద్, కాశవత్రి వంశీ, రాధ కృష్ణ, వేలిచాల సత్య నారాయణ, వర్ధినేనీ లింగా రావు, పంబాల శంకర్, జవ్వాజి రవి, బజాజ్ మహేష్ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ఓటరు నమోదు పక్కాగా నిర్వహిస్తాం

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో ఎలక్షన్స్ నిర్వహణ ఓటర్ నమోదు పక్కా గా నిర్వహిస్తామ



ని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతిని ధులతో, ఆర్డీవోలతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నియోజక వర్గాల వారీగా ఎంతమంది ఓటర్స్ ఎన్ని పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి అని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఓటర్ నమోదు ప్రక్రియ ఇప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫారం 6 ఫామ్ ద్వార ఎప్పటికపుడు కొత్తగా ఓటర్లు నమోదు కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు.అలాగే ఫామ్ 8 ద్వారా చిరు నామా అడ్రస్ మార్పులు చేర్పులు చేసుకోవచ్చని అన్నారు. బూత్ లెవెల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులు ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ,కలెక్టరేట్ పరిపాలన హకీమ్,ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య జగిత్యాల అర్బన్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించిన సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి జగిత్యాల లో కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన, కాంగ్రెస్ నాయకులు కార్యక్రమం నిర్వహించారు.వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్సీ



జీవన్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, అది శ్రీనివాస్ కు కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శంకర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, నాయకులు గుండా మధు,లైశెట్టి విజయ్, మాజీ కౌన్సిలర్ దుర్గయ్య, మాజీ ఎంపీపీ రమేష్ బాబు, ఊత్తురి గంగాధర్, కొండ్ర జగన్, స్వామిరెడ్డి, ధ్యావర శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలను పాతరేసింది

## -420 హామీలకు బడ్జెట్లో నిధుల కేటాయింపులే లేవు -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 6 గ్యారంటీల ను మరిచిపోయిందని, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను అటకెక్కించి ఈ బడ్జెట్లో ఆరు గ్యారంటీలను పాతరేశారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బుధవారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు . 420 హామీల గురించి బడ్జెట్లో ఎక్కడ నిధులు కేటాయించలేదన్నారు. బడ్జెట్ తో ముఖ్యంగా మహిళలు , వృద్ధులు తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. ఆడపిల్లలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, కళ్యాణ లక్ష్మి కింద అందిస్తామన్న తులం బంగారం విషయాన్ని మరిచిపోయిందన్నారు. 4,000 పింఛన్, మహిళలకు 2500 పథకాలకు ఈ బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు చేయలేదని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డ్ ల ఊసే లేదని , ఉద్యోగుల పి.ఆర్.సి కి సంబంధించి ఏలాంటి ప్రకటన చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటని, అధికారంలోకి రావడానికి కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి , నేడు ఆ విషయాలను మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ను ఎవరు విశ్వసించడం లేదని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు నీటి మూటలాంటివని, అబద్దాలు, మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా కామెంట్ చేశారు.



# ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పోషణ్ మేళా

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా ఇన్సిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బుధవారం పోషన్ మేళా కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పోషకాహారం గురించి వివరించారు. సూక్ష్మ పోషకాలలో భాగమైన అయోడిన్ లోపంద్వారా యుక్తవయస్సు మహిళల్లో థైరాయిడ్,గాయిటర్ వంటి రుగ్మతలు వస్తాయని పిల్లల్లో మందబుద్ధి శారీరక ఎదుగుదల లోపిస్తుందని తెలిపారు. అయోడిన్ ఉన్న ఆహార పదార్థాలు, పాలు, పాలపదర్థాలు, అయోడైజ్డ్ ఉప్పు, చేపలు, రొయ్యలు, కూరగాయలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని వివరించారు. అనంతరం అయోడిన్, పోషకాహారం పైన ఆటల పోటీలు క్విజ్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపల్ దేవా శంకర్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ మంజుల, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంస్థ అవుట్ రీచ్ వర్కర్స్ మౌనిక, ఎల్లదాస్, నవీన్, స్వాతి, మమత, తదితరులు పాల్గొన్నారు.



## పదవతరగతి విద్యార్థులకు పరీక్షపడ్ లు పెన్నులు పంపిణీ

**సూర్య మేడిపల్లి**

ఈ శుక్రవారం రోజు నుండి పదవతరగతి పరీక్షలు ప్రారంభం కానుండటంతో మండలంలోని అన్ని గ్రామాల జిల్లాపరిషత్ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరీ నాగరాజు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఎక్కువ మార్కులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్,మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్,బండారి మహేష్, ముస్కెం జలంధర్,ప్రేమ్ సాగర్ లు పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ మైనర్ బాలిక మృతి

**సూర్య పెగడపల్లి**

మైనర్ బాలికను ఇద్దరు వ్యక్తులు ప్రేమ పేరుతో వేధించగా వేధింపులు తాళలేక పురుగుల మందు తాగిన బాలిక చికిత్స పొందుతూ మృతి ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండలం రాంబద్రుని పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక మండలంలో ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది. బాలిక గ్రామానికి చెందిన బాస రాము, గొల్లపల్లి మండలంలోని రంగదామునిపల్లి చెందిన మైనర్ బాలుడు తో కలిసి మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి, ప్రేమించకపోతే పరువు తీస్తానని భయభ్రాంతులకు గురి చేయగా, వేధింపులు తాళలేక మైనర్ బాలిక గత నాలుగు రోజుల క్రితం శనివారం పురుగుల మందు సేవించగా గమనించిన బాలిక తల్లి మొదటగా జగిత్యాలలోని శ్రద్ధ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ లోని ప్రైవేటు హాస్పిటల్ లో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు బి.ఎన్.ఎస్, ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిహెచ్ రవి కిరణ్ తెలిపారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కట్ల కుంట గ్రామానికి చెందిన గడ్డం బుచ్చిరెడ్డి93 అనే వృద్ధుడు బుధవారం రోజు పురుగుల మందు తాగి మృతిచెందాడు.మృతునికి కొంతకాలం క్రితం హైడ్రోసిల్ ఆపరేషన్ అయి నొప్పులు తగ్గకపోవడం తోపాటు గత రెండు సంవత్సరాల క్రితం మృతుని భార్య చనిపోవడంతో మానసికంగా కుంగిపోయి ఇంట్లోనే ఎవరు లేనిసమయంలో పురుగుల మందు తాగగా గమనించిన కుటుంబసభ్యులు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు.మృతుని కొడుకు గడ్డం గంగారెడ్డి పిర్యాదు మేరకు ఎస్సై శ్యామ్ రాజ్ కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కి కేరఫ్ రాష్ట్ర బడ్జెట్

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి కి కేరాఫ్ గా మారిందనీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు పయోగపడుతుందని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ, విద్యా, వైద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం(ఇందిరమ్మ ఇళ్లకు) కూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. బడ్జెట్ పై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితమని చెప్పారు. అప్పుల ఊబిలో కోరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రణాళికతో ముందుకు నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పెన్నుల పంపిణీ

**సూర్య మేడిపల్లి/బీమారంబి**



మండలంలోని వెంకట్రావు పేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీర్ట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానుండటంతో విద్యార్థులకు జీర్ట్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత అంగడి ఆనంద్ కుమార్ పరీక్ష ప్యాడ్ లు పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గోలి రవికిరణ్,మేడిపల్లి బీమారం ఎంపిడిఓ లు పద్మజా,నీరజ లు,మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి,ఉపాధి హామీ ఈ సీ నవీన్,హెడ్మాస్టర్ రవీందర్,సెక్రటరీ ప్రవీణ్,ఉపాద్యాయులు,విద్యార్థులు,గ్రామ నాయకులు కొత్తపెల్లీ అజయ్,ఉత్కం అజయ్ లు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ఆశయాలు సాధిస్తాం

### -ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి



**సూర్య కరీంనగర్ టౌన్**

వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక ముకుందలాల్ మిశ్రా భవన్ లో ఐద్వా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కోనేటి నాగమణి మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం తన 14 ఏండ్ల వయసులోనే తుపాకీ చేతబట్టి రజాకారులపై తిరుగుబాటు ఎగరవేశారని, సాయుధ పోరాటంలో నడుం బిగించిన మొట్టమొదటి మహిళా ఆమె అని కొనియాడారు.స్వరాజ్యం మాటలే తుపాకి తూటాలుగా రైతులు, కార్మికులు,మహిళలు, బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన మహనీయురాలని అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, ఆంధ్ర మహాసభలో సైతం ఆమె కీలకపాత్ర వహించారని అన్నారు. మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మహిళా సమస్యలపై ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ద్యావ అన్నపూర్ణ ఐద్వా టౌన్ కార్యదర్శి చేని రోజా కోనేటి సుజన స్వప్న ఎం శాంతవ్వ సరోజ మనమ్మ లక్ష్మి రజిని కనక లక్ష్మి మానస అనిత నాగమణి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు 10వ తరగతిలో ఏ గ్రేడ్ తెచ్చుకోవాలి

### - పీఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత



**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం సుందరగిరి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం పీఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో 30మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసి ప్రోత్సహించిన పిఆర్పీ న్యూస్ యూట్యూబ్ ఛానల్ కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ పావని,తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్,మన తెలంగాణ రిపోర్టర్ పత్తెం శ్రీనివాస్,పీఆర్పీ న్యూస్ ఛానల్ సీఈఓ పత్తెం రమేష్,మనం రిపోర్టర్ శేషం నరసింహచార్యులు,సూర్య రిపోర్టర్ జేరుపోతుల సదానందం, తెలంగాణ పత్రిక రిపోర్టర్ ఎనగందుల అశోక్,పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వండి

## - సమాచారం గోప్యంగా ఉంచుతాం - మంథని సిఐ బి. రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ**

గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని మంథని సిఐ బి.రాజు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ ఆధ్వర్యంలో రామయ్యపల్లి గ్రామంలో బుధవారం ప్రజలకు డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సిసి కెమెరాల ఉపయోగాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సిఐ రాజు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న శాంతి భద్రతల గురించి తెలుసుకుని మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయంలో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100 కు కాల్ చేయాలని, దగ్గరలో ఉన్న బ్లూ-కోట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధిలోని వచ్చి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా అత్యవసర సమయంలో పోలీస్ డయల్ -100 ను ఉపయోగించుకోవాలని సూచించారు. వాహన



దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, చిన్న చిన్న రోడ్డ సేఫ్టీ నియ మాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అన్నారు. హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. నేర చెదనకు, నేర నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాలను కాలనీలలో ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు ముందుకు రావాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు సమాచారం అందించి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సి ఆర్ పి)లో ఫిర్యాదు చేయాలని, సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం) ద్వారా అడ్వర్టైజ్మెంట్, ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ చూసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు అని అన్నారు. రుణ మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్లకు స్పందించవద్దని, ఏదైనా తక్కువ రేట్లకు వస్తాయంటే నమ్మి మోస పోవద్దని, బ్యాంకుల నుంచి గానీ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుండి అని గాని ఫోన్ చేసి మొబైల్ ఓటీపీ అడిగితే చెప్పవద్దని, బ్యాంకు వారు ఎప్పు డు ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడగరు అనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. దేశ భవిష్యత్తు ను నిర్ణయించే యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్ళి విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, గ్రామంలో ఎవరైనా గంజా, ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తమ దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వశాంతిలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులందరూ తమ తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,పాఠశాలలో నర్సరీ నుండి తమకు ఉన్న బంధాన్ని తెలియజేస్తూ ఎంతో ఆనందంగా గడిపారు.ఒక దశలో పాఠశాల విడిచి వెళుతున్నందున గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.తొమ్మిదో తరగతి విద్యార్థులు, వచ్చే పదవ తర గతి లో అధిక మార్కులు సాధించడానికి గురువులు,కన్న తల్లిదండ్రులు చూపిన మంచి బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ముందుగా పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థినీ,విద్యార్థులు అనుకున్నటువంటి మార్కులు, మంచి ర్యాంకులు సాధించి మన పాఠశాలను అగ్రగామిగా నిలపాలని కోరారు.భవిష్యత్తులో కూడా మీరు మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్,రంజిత్,షారు, రజిత, సంజన, శ్రీజ, శృతి,మనిషా,అపర్ణ,మమత, ప్రత్యూష,మమత,రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**సూర్య, హుజురాబాద్**

2024-25 విద్యా సంవత్సరానికి గాను ఈనెల 21 నుండి ఏప్రిల్ రెండు వరకు జరిగే పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసిన ట్లు హుజురాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ తెలిపారు. హుజురాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు 13, ప్రైవేటు పాఠశాలలు, 9 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థుల సంఖ్య 244 మంది కాగా, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య 337 అని ఆయన తెలిపారు. వీరికి తోడు ప్రైవేటుగా పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యం కోసం హుజూరాబాద్ మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అన్నారు. పదవ తరగతిపరీక్షా కేంద్రాలుగా హుజురా బాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాలతో పాటు చెల్పూర్ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లు ఉన్నాయని ఆయన అన్నారు. చెల్పూర్ లో 210 మంది, ఉన్నత పాఠశాలలో 220 మంది బాలికల పాఠశాలలో 185 మంది,



బాలుర పాఠశాలలో 200 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఒక్కొక్క పరీక్ష కేంద్రంలో ఒక్కొక్క చీఫ్ సూపరింటెంట్ డిపార్టెంటల్ ఆఫీసర్ లతోపాటు పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్యను బట్టి ఇన్విజిలేటర్లను నియమించినట్లు ఆయన తెలిపారు. ఇన్విజిలేటర్గా డ్యూటీలు పడిన ఉపాధ్యాయులు గురువారం సంబంధిత పరీక్షా కేంద్రాలలో రిపోర్ట్ చేయవలసి ఉంటుం దని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సమయానికంటే ముందు తమ హాల్ టికెట్లతో విద్యార్థులు హాజరుకావాలని ఆయన కోరారు

# పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- **రేపటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు**
- **గంగాధర మండలంలో పరీక్ష రాయనున్న 731 విద్యార్థులు**
- **మండల విద్యాధికారి ప్రభాకర్ రావు**

**సూర్య, గంగాధర**



ప్రభుత్వం నిర్వహించనున్న పదవతరగతి వార్షిక పరీక్షలకు గంగాధర మండలంలో ని పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ రావు తెలిపారు. మండలంలో 3పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 731 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఇందులో ప్రభుత్వం పాఠశాలల నుండి బాలురు 185 బాలికలు 273 ప్రైవేట్ పాఠశాలల నుండి బాలురు 160 బాలికలు 113 విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నారని అన్నారు. గంగాధరలో రెండు, గర్శకుర్తిలో ఒకటి కేంద్రంను ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు గంట ముందే చేరుకోవాలన్నారు. ప్రభుత్వం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాలవద్ద అన్నివసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి బయ్యాందోళన గురికావాద్దన్నారు. ప్రతి రోజూ ప్రణాళిక బద్ధంగా చదువుకుంటూ పరీక్షలు రాయాలని, పరీక్షలు రాయబోతున్న విద్యార్థులందరికి అల్ ది బెస్ట్ తెలియజేశారు.

# విద్యార్థి కిడ్నాప్

**- గంటలోపే ఛేదించిన పోలీసులు**

**సూర్య, పెగడపల్లి**



ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి అపహరణకు గురై గంట వ్యవధిలోనే కేసును చేదించి బాలుడిని సురక్షితంగా తల్లిదం డ్రులకు అప్పగించిన ఘటన పెగడపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన బలవేణి రంజిత్ కుమార్ వయసు 16 సంవత్సరాలు ప్రస్తుతం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న క్రమంలో బుధవారం ఉదయం స్కూల్ కి వెళ్లి మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు పాఠశాల ముగించుకొని రంజిత్ తన స్నేహితుడైన శివరాత్రి శివ హోండా షైన్ బైక్ పై ఇద్దరు పెగడపల్లి వస్తుండగా మార్గమధ్యంలో సబ్స్టేషన్ వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి దగ్గరికి రాగానే కరీంనగర్ తీగల గుట్టపల్లికి చెందిన నవీన్ కుమార్, ఆరేపల్లి అనిల్, గసిగంటి వర్ధన్, మైస అజయ్ లు నలుగురు కలిసి తెలుపు రంగు TS 09 EP4569 కారులో వచ్చి, నవీన్ కుమార్కి చెందిన పెంపుడు కుక్కని దొంగిలించాడనే అనుమానంతో, విద్యార్థి బలవేణి రంజిత్ కుమార్ని బలవంతంగా కారులో ఎక్కించుకొని కరీంనగర్ వైపు వెళుతుండగా తన స్నేహితుడైన శివరాత్రి శివ, స్కూలు ప్రిన్సిపల్ కు, రంజిత్ కుమార్ తల్లిదండ్రులకు తెలియ జేశాడు. విద్యార్థి తండ్రి బలవేణి కోటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి గంటవ్యవధిలోని ఎస్సై సిహెచ్ రవికిరణ్, సిబ్బంది కానిస్టేబుల్ వెంకటరెడ్డి, రవిందర్, శ్రీనివాసులు వెళ్లి ఆ నలుగురు పట్టుకొని, అరెస్టు చేసి కారుని సీజ్ చేసి, బాలుడు రంజిత్ కుమార్ని తల్లిదండ్రులకు అప్పచెప్పినట్లు ఎస్సై తెలిపారు.

# సింగరేణి ఇన్సెంటివ్కు

## 2688 మంది ఉద్యోగులు అర్హత సాధింపు

**- రూ.47.18 లక్షలు చెల్లించిన యాజమాన్యం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి యాజమాన్యం ఫిబ్రవరి నెలలో తీసిన ఉత్పత్తి కి స్పెషల్ ఇన్సెంటివ్ కింద 2688 మంది ఉద్యోగులు అర్హత సాధించారు. కొత్తగూడెం జెవిఆర్ ఓసీపీ-2 లో 298 మంది, ఎల్లందు లో కోయగూడెం ఓసీపీ-2లో 67 మంది, మణు గూరు ఓసీపీ లో 92 మంది, ఆర్జీ-1 జీడీకే-11వ గని లో 552 మంది, భూపాలపల్లి లో కెటికే-8వ గనిలో 272 మంది, కెటికె ఓసీపీ-2 లో 142 మంది, మందమర్రి కేకే-5 ఇంక్లైన్ లో 247 మంది, కేకే ఓపెన్ కాస్ట్ లో 155 మంది, శ్రీరాంపూర్ లో ఆర్ కె-5 ఇంక్లైన్ లో 272 మంది, ఆర్ కె-6 ఇంక్లైన్ లో 205 మంది, ఆర్ కె న్యూటెక్ ఇంక్లైన్ లో 209 మంది, సిహెచ్ పి లో 99 మంది, ఆర్జీ-3 ఓసీపీ-1 సిహెచ్ పి లో 78 మంది స్పెషల్ ఇన్సెంటివ్ కు అర్హత సాధించారు. వీరందరికి రూ.47.18 లక్షలు చెల్లించారు. స్పెషల్ ఇన్సెంటివ్ సాధించిన ఉద్యోగులందరినీ సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ, కొప్పుల వెంకటేశ్వర్లు, డి.సత్యనారాయణ రావు, జీఎంలు నరేంద్ర సుధాకరరావు, మునిగంటి శ్రీనివాస్, దేవేందర్, డి.లలిత్ కుమార్, అల్లి రాజేశ్వర్ రెడ్డి, దుర్గం రాంచందర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్లు అభినందించారు.

# ఎంపి నిధులు కేటాయించడంతో మండల బిజెపి హర్షం

**సూర్య-కథలాపూర్**




పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండలానికి నిధులు మంజూరు చేయడంతో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ సిరికొండ, తాండ్రియాల, కథలాపూర్ గ్రామాలకు బోరు బావి, మోటర్, దూలురు గ్రామ రజక సంఘ భవనంకు రూ.మూడు లక్షలు మంజూరు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా నిధుల మంజూరుకు కృషి చేసిన సహాయ మంత్రి బండి సంజయ్, వేములవాడ నియోజక వర్గ నాయకులు చెన్నమనేని వికాస్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సినియర్ నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు, నరేడ్ల రవి, కాశోజీ ప్రతాప్,కథలాపురం మహేష్, గడ్డం జీవన్ రెడ్డి, తెడ్డు మహేష్, బద్రి సత్యం తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి,మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య మల్యాల**

ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ



కులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెల్మల లక్ష్మారెడ్డి, శనిగారపు తిరుపతి, ముప్పారపు సాగర్, అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ముప్పారపు రవీందర్, తోడేటి బాబు, బెజ్జంకి చిన్న దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లాలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు హైదరాబాద్ లో జరిగిన తైక్వాండో పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఈనెల 1వ, రెండవ తేదీల్లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం, (యూసఫ్ గూడ) హైదరాబాద్ లో తెలంగాణ తైక్వాండో అసోసియే షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 13వ ఓపెన్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో క్యోరుగి, పూంసే విభాగంలో పోటీలు నిర్వహించగా సబ్



జూనియర్ విభాగంలో

పి. సాయి వినీల్ (8వ తరగతి) బంగారు, వెండి పథకాలు, ఎం. అన్విత (8వ తరగతి) కాంస్య పథకాలు సాధించగా, క్యాడేట్ విభాగంలో ఎం. రిశాంత్ (7వ తరగతి )బంగారు, వెండి పథకాలు కే. హారిక (7వ తరగతి) రెండు కాంస్య పథకాలు, కే. తన్విత రెడ్డి (4వ తరగతి) ఒక కాంస్య పథకం సాధించి విజేతలుగా నిలిచారని తైక్వాండో కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే విజేతలను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ,పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి అభినందించి ఇటువంటి పథకాలు ఇంకా సాధించి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ లు మానస, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# రిజర్వేషన్ బిల్లుల ఆమోదం పట్ల కాంగ్రెస్ నేతల హర్షం

**సూర్య, వీణవంక**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎస్సీ రిజర్వేషన్ బిల్లును, బిసి లకు స్థానిక సంస్థలలో, ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ ను కల్పిస్తూ శాసనసభలో అమలు చేయడం హర్షించదగ్గ విషయమని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వీణవంక బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో



సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు లకు మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, దాసరపు లక్ష్మణ్, గంగాడి రాజిరెడ్డి, మేక వీరయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాదాసి సునీల్, ఎండి. రషీద్, గ్రామ శాఖ అధ్యక్షులు ఓరం శ్రీనివాస్, లక్ష్మణ్, శశిధర్ రెడ్డి, కోమల్ రెడ్డి, లక్ష్మి నారాయణ, జైపాల్ రెడ్డి, పైడి కుమార్, మధుకర్ రెడ్డి, హరీష్ రెడ్డి, కండి మహేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కార్యకర్తల సమావేశం

# ఎంఎల్ఏ గంగుల దిశానిర్దేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈనెల 23వ తేదీన కరీంనగర్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కరీంనగర్ నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన వారి కాంపు కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరీంనగర్ కు ఈనెల 23వ తేదీన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సమావేశానికి హాజరుకానున్నారని.. ఇదే సమావేశంలో ఏప్రిల్ 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు వారు హాజరై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు జివి రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్, కరీంనగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు,డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్ లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలం

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి నిధులు కేటాయించడంలో విఫలమైందని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా తక్కువ నిధులు కేటాయించలేదని కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో విస్మరించిందని తక్షణమే రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కష్టాలు తీర్చేలా ఈబడ్జెట్ లేదు

## -మైనార్టీ సంక్షేమం ఆచరణలో అమలు చేయాలి

### పేంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్

**సూర్య కరీంనగర్ టౌన్**



2025 - 2026 సంవత్సర రాష్ట్ర బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చేలా కనిపించడం లేదు..ప్రతి రంగానికి ప్రతి వర్గానికి ఇబ్బందిగా ఉంది.6 గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీల అమలు ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. పేద ప్రజల కష్టాలు పైన ధ్యాస లేకుండా ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ భారంగా ఈబడ్జెట్ నిరాశ జనకంగా ఉంది. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పడిపోయింది.మహిళలు, వృద్ధులకు, యువ, విద్యా రంగాలపై ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో శీతకన్ను ప్రదర్శనలా మారింది. మైనారిటీ సంక్షేమం కేవలం గత టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఈ కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం కాగితాల్లోనే వేలకోట్ల బడ్జెట్ గా మిగిలిపోతుంది. ఆచరణలో అమలు చేసినప్పుడే ప్రభుత్వానికి సార్థకత వచ్చినట్లు అర్థం.

## పదవతరగతి విద్యార్థులకు పరిక్షపడ్ లు పెన్నులు పంపిణీ

**సూర్య మేడిపల్లి**

ఈ శుక్రవారం రోజు నుండి పదవతరగతి పరీక్షలు ప్రారంభం కానుండటంతో మండలంలోని అన్ని గ్రామాల జిల్లాపరిషత్ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం రోజు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు పరీక్ష ప్యాడ్ లు పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఎక్కువ మార్కులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్,మాజీ ఎంపీపీ మకిలి ఇబ్రాయిల్,బండారి మహేష్, ముస్కెం జలంధర్,ప్రేమ్ సాగర్ లు పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కి కేరఫ్ రాష్ట్ర బడ్జెట్

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి కి కేరాఫ్ గా మారిందనీ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు పయోగపడుతు ందని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ, విద్యా, వైద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం(ఇందిరమ్మ ఇళ్లకు) కూ పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. బడ్జెట్ పై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థరహితమని చెప్పారు. అప్పుల ఊబిలో కోరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రణాళికతో ముందు కు నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

# రిజర్వేషన్ల బిల్లులపై కాంగ్రెస్ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



బిసి, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులు అసెంబ్లీలో ఆమోదం చెందడం పట్ల బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రిజర్వేషన్ కేటాయించిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయం

## తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

**సూర్య కొత్తపల్లి.....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో బీసీ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా బీసీ రిజర్వేషన్లపై మాట ఇచ్చిన విధంగానే ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టడం సంతోషకరమైన విషయం అని అన్నారు. బీసీల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్, సురేష్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళుగా రాష్ట్ర బడ్జెట్

# ఓర్వలేకే ప్రతిపక్షాల ఆరోపణలు

## - సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఓవైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాలకు బడ్జెట్లో పెద్దపీట వేశామని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా 70 వేల కోట్లను కేటాయించామని ఆయన అన్నారు. విద్య, వైద్య శాఖకు కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని, రైతాంగానికి సముచిత స్థానం కల్పించామని తెలిపారు. ప్రతిపక్షాలకు విమర్శించడానికి అవకాశం లేకుండా బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని, వివిధ శాఖలకు కేటాయింపులను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ కేటాయింపులకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజా పాలనలో కేటాయింపులకు సంక్షేమానికి చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు.

# ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పోషణ్ మేళా

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా ఇన్సిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు బుధవారం పోషన్ మేళా కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు పోషకాహారం గురించి వివరించారు. సూక్ష్మ పోషకాలలో భాగమైన అయోడిన్ లోపంద్వారా యుక్తవయస్సు మహిళల్లో థైరాయిడ్,గాయిటర్ వంటి రుగ్మతలు వస్తాయని పిల్లల్లో మందబుద్ధి శారీరక ఎదుగుదల లోపిస్తుందని తెలిపారు. అయోడిన్ ఉన్న ఆహార పదార్థాలు, పాలు, పాలపదర్థాలు, అయోడైజ్డ్ ఉప్పు, చేపలు, రొయ్యలు, కూరగాయలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని వివరించారు. అనంతరం అయోడిన్, పోషకాహారం పైన ఆటల పోటీలు క్విజ్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రిన్సిపల్ దేవా శంకర్, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ మంజుల, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ మిట్టపల్లి లిటిల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సంస్థ అవుట్ రీచ్ వర్కర్స్ మౌనిక, ఎల్లదాస్, నవీన్, స్వాతి, మమత, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై సిరిసిల్లలో సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలా భిషేక నిర్వహించారు.మాదిగ మాదిగ ఉప కులాల 30 ఏళ్ల కల సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రులకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించారు. అనంతరం టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకులూరి బాలరాజు, పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నరసయ్యలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కళా సహకారం అయిందని,అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వాలు మాదిగలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాట నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు అయితే మాదిగ మాదిగ ఉపకులాలు విద్య రాజకీయంగా ఆర్థికంగా ఎదగగలుగుతారని వారన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బైక్‌ల ర్యాలీ

**సూర్య మేడిపల్లి/ మారం**



టీ పి సీసీ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు,బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నేతృత్వంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో బీమారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్,టీ పి సీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆద్వర్యంలో బుధవారం రోజు బీమారం మండల కేంద్రంలో బైక్ ల ర్యాలి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపా సులు పేల్చి స్వీట్లు పంచారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ బీ సి లకు 42శాతం రిజర్వేషన్ లు,ఎస్సీ ల వర్గీకరణను అసెంబ్లీ లో ఆమోదం తెల్పినందున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి తో పాటు జిల్లా నాయకులు నీరేటి మల్లేశం,మండల ఉపాధ్యక్షుడు పుప్పాల కొమురయ్య,తౌకల నర్సయ్య,గ్రామ శాఖ ప్రెసిడెంట్ బక్కురి నరేష్,బి సి సెల్ ప్రెసిడెంట్ ముంజ కిషన్,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ దాసరి గణేష్,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఎం డీ సయ్యద్, మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్,సోషల్ మీడియా బూరం అరుణ్ కుమార్,మార్కెట్ కమిటీ సభ్యులు సుర కంటి రాజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉమ్మడి రవి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల చెంతకే భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

శ్రీరామనవమినీ పురస్క రించుకొని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రుల కళ్యాణం తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో ద్వారా అందచేస్తా మని సిరిసిల్ల డిపో మేనేజర్ ప్రకాష్ రావు తెలిపారు. బుధవారం రోజున సిరిసిల్ల బస్ స్టేషన్‌లో తలంబ్రాల బుకింగ్ రశీదు పుస్తకాలను ఆవిష్క రించినారు.అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ కల్యాణ తలంబ్రాలు బుకింగ్ కోసం భక్తులు సిరిసిల్ల బస్టాండ్‌లోని కార్గో కార్యాలయంలో,డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వద్ద,ఏజెంట్‌ల వద్ద 151/-లు చెల్లించి బుకింగ్ రసీదును పొందగలరని సూచించారు.స్వామివారి కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని శ్రీరాముడి ఆశీస్సులను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, కార్గో సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.తలంబ్రాలు బుకింగ్ కోసం 9154298576, 9154298577, 9492448189 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## మానవత్వం చాటుకున్న కాటి కాపరి

**- మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం**

**సూర్య బోయినపల్లి**

గ్రామాల్లో ఎవరు మృతి చెందిన కాటికాడ మృతుల కుటుంబుకులను అడుకోవడానికి ఉండే కాటి కాపరి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే బోయినపల్లికి చెందిన సురకాని మల్లేశం రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతిచెందగా దాన సంస్కారాలు బుధవారం జరిగాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు క్షీరాభిషేకం

**సూర్య మల్యాల**



బీసీ ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రప టాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, శనిగారపు తిరుపతి, కంచర లక్ష్మణ, చారిదిండు ప్రవీణ్ కుమార్, నేరెళ్ల సతీష్ రెడ్డి, ముప్పారపు సాగర్, కోటి శ్రీకాంత్, దూడం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించిన, ఇతరులకు సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవు

**- సీఐ వెంకటేశ్వర్లు**

**సూర్యచందుర్తి**



గంజాయి కేసులలో పట్టుబడిన వారికి స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించచరు,అనంతరం సి.ఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్‌ల నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెర ప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ నేతృత్వంలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ & డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. ఈ కౌన్సిలింగ్లో స్థానిక ఎస్సై అంజయ్య, అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నిషేధిత చట్టాలపై మహిళలకు అవగాహన సదస్సు

**సూర్య పెగడపల్లి**

బాల్యవివాహాలు మానవ అక్రమ రవాణా నిషేధ చట్టాలపై జ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం గ్రామ మహిళ సమాఖ్య సంఘాల అధ్య క్షులకు ఏపీఎం, డి సమత అవగాహన సదస్సు నిర్వహించారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**


**సూర్య సారంగాపూర్**



నిర్మాణ దశలో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధ వారం సారంగాపూర్ మండలం లోని నాగునూర్ సీసీ రోడ్డు పనులను లచ్చుక్క పేట గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పల్లె దవాఖానా నిర్మానుల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రెండు నెలల లోపు పూర్తి చేయాలని అన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న సిసి రోడ్ పనులను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జగిత్యాల ఆర్డిఓ పులి మధుసూదన్ గౌడ్, డి ఈ మిలింద్, సారంగాపూర్ తహసిల్దార్ జమీర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని పోతారం గ్రామంలోని స్వయంభు వెలిసిన ఐలవేణి మల్లికార్జున జాతర బ్రహ్మోత్సవాల్లో బుధవారం బిఆర్ఎస్ పార్టీ సారంగాపూర్ మండల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నాలుగు రోజులు జరుగుతున్న మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో ఆలయ పూజారులు పట్నాలు, అగ్గి గుండాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్లప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతల గంగా రెడ్డి,మాజీ సర్పంచ్ బైరి మల్లేష్ యాదవ్, సాంబారి గంగాధర్, గుర్రం స్వామి తదితరులు ఉన్నారు.

## యువకుని వైద్యం కోసం ఎల్ఓసి అందించిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**

అనారోగ్యంతో బాధ పడుతు వైద్యం కోసం నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాయికల్ మండలం ఒడ్డేలింగాపూర్ గ్రామానికి చెందిన సూర సాగర్ కు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి రూ.2 లక్షల50 వేల విలువ చేసే ఎల్.ఒ.సి.ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స కోసం చేరడంతో ఈ విషయం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్సీ వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు ఎల్ వో సి మంజూరు చేశారు.కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి,కాంగ్రెస్ ప్రభు త్వానికి,రాయికల్ పట్టణ మండల కాంగ్రెస్ నాయకులకు యువకుని తండ్రి సూర పాపయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి దర్శించుకొని అనంతరం ఎన్నికల ముందు స్వామివారి కట్టిన ముడుపుని విప్పి మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేష్, బల్వంతపూర్ మాజీఎంపీటీసీ సంఘని రవి, బిజెపి నాయకులు బోట్ల ప్రసాద్, కొక్కెర మల్లేష్ యాదవ్, పిల్లి రాజశేఖర్,నాగరాజు,కందుల వినోద్,భూసారపు మౌనిక్, పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్

**- స్కూల్ ఆవరణలో మొక్కలు నాటిన విద్యార్థిని ప్రణిత..**

**సూర్య బోయినపల్లి**

మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గారు చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన కార్యక్ర మంలో పాల్గొని మొక్కలు నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ మాజీ సర్పంచ్ చిందం రమేష్ చిన్న కుమార్తె ప్రణిత జన్మదినం పురస్కరించుకొని తమ సహచర విద్యార్థులతో కలిసి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# ఎస్సీ వర్గీకరణ,బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం చారిత్రాత్మకం..

సూర్యజి

ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ నాయకులు సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు దారబోయిన నరసింహం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో టీపీసీసీ పిలుపుమేరకు అసెంబ్లీ లో బీసీ బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే విజయ రమణారావుల చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ



రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి మేలు జరుగునుందని హర్షం వ్యక్తం చేశారు.. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,జూలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,లోక జలపతిరెడ్డి,గొట్టిముక్కల రవీందర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి స్వామి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఫకీర్ మహ్మద్, సిరికొండ కొంర య్య,అమరగాని లింగయ్య,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు కందుకూరి అంజయ్య,కొండ్ర సంతోష్, మంద రమేష్, శంకరయ్య,సోషల్ మీడియా మండల కన్వీనర్ కొప్పుల శ్రవణ్, కోరపు సంపత్,వేల్పుల లింగయ్య, ముమ్మాడి రవి,పెసర స్వామి పల్నాటి రవి, ఆవుల సంతోష్,కనకం తిరుపతి మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోట్ల వెంకటేష్,తిరుపతి వెంకట్రావు పల్లె మాజీ ఎంపిటిసి కనుకుంట్ల అంజయ్య,తుమ్మ కనకయ్య,దాడి కుమార్ మల్లేతుల కొమురయ్య,రేచావేని లింగయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ

సూర్య, సెంటినరీ కాలనీ




సెంటినరీ కాలనీ లోని సాయి శ్రీ మెడికల్ షాప్ బొద్దుల వెంకటరమణ రజిత కుమారుడు అభినయ్ జన్మదిన దినోత్సవాన్ని పురస్కరించుకొని పన్నూరు గ్రామంలో నివాసం ఉంటున్న ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం సింగరేణి యువ బలగం ప్రతినిధి మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ ఎంపటి శేషి కుమార్ ద్వారా సింగరేణి యువ బలగం టీం కి కుటుంబ పరిస్థితి చెప్పగానే స్పందించి సహాయం చేసిన బొద్దుల అభినయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. మనం చేసే సహాయం పేదవారికి ఆకలి తీర్చడమే ధ్యేయంగా పనిచేయాలనే సంకల్పం తో కృషి చేస్తున్న సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు గంధి శ్రీనివాస్,సతీష్,భాస్కర్,సుధాకర్ పాల్గొన్నారు.

## 23న టీబీఎస్ ఎస్ఎస్ రాష్ట్ర కమిటీ ఎన్నిక

**- డాక్టర్ సముద్రాల విజయ సారథి**

సూర్య, సెంటినరీ కాలనీ



యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దేవాలయ ఆవరణలో ఈ నెల 23వ తేదీ ఆదివారం రోజున జరగబోయే తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టి.బి.ఎస్.ఎస్.ఎస్) రాష్ట్ర కమిటీ ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి తెలిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవుల ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షుడు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ ఆదేశానుసారం ఎన్నికల నిర్వహణ అధికారి దేశపతి రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో విధిగా జిల్లాలోని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య సభ్యులందరూ పాల్గొని ప్రజాస్వామ్య బద్ధంగా సంఘ నాయకులను ఎన్నుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఏ ఐ కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం.

సూర్య, ఓదెల




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ల్యాబ్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరుగు తున్నది. అందులో భాగంగా ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను ఎంపిక చేశారు. ఈ కంప్యూటర్ ల్యాబ్ ను మండల విద్యాధికారి వై రమేష్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా రమేష్ మాట్లాడుతూ అధునాతన ఏ ఐ కంప్యూటర్ ల్యాబ్ తో విద్యార్థులకు విద్యాబోధన మరింత సులభతరం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఏసుదాస్ ,ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కే లక్ష్మణస్వామి, ఏ ఏ పి సి చైర్మన్ మాటూరి సుమలత రెండు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .

## బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.

సూర్య, ఓదెల

తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత తో పటుగా, 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇన్ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన శుభ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ కుల గణన ,ఎస్సి వర్గీకరణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆమోదించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ఈ బిల్లుల ద్వారా ప్రజలకు తెలిసిందని ఆయన అన్నారు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా కుల గణన జరగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్, చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించి ఇప్పుడు ఆమోదం తెలపడం పట్ల ఆయన హర్ష%శీ% వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఢిల్లీ శంకర్, కుంచం మల్లయ్య ,పల్లపు కొమురయ్య ,పాకాల కరుణాకర్ రెడ్డి, కోమల్ల సుధన్, బండారి చంద్రయ్య, అట్ట పల్లి మధు ,జంగం కొమురయ్య మరి మల్లయ్య, జిదుల రాజయ్య , పోతార్ల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**- సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు**

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు అన్నారు. బుధవారం లద్నాపూర్ గ్రామంలోని సేవా భవన్ నందు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులను సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకరరావు సందర్శి ంచి, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యుల కోసమే కాకుండా, పరిసర ప్రాంతాల నిరు ద్యో గ యువత కోసం కూడా ఎన్నో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని, నైపుణ్యాన్ని సంపాదించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. గతంలో శిక్షణ పొందిన చాలా మంది మహిళలు, ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతూ, ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యదర్శి మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, శిక్షకురాలు స్వప్న, అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో విద్యార్థులను ప్రోత్సహించిన వైస్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్

సూర్య, సెంటినరీ కాలనీ




రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో సెంటినరీ కాలనీ లోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరం లో పాల్గొన్నారు. ఏడు రోజుల ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం కార్యక్రమం లో భాగంగా మూడవ రోజు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బచ్చు నవీన్ కుమార్ పాల్గొని విద్యార్థులను స్వచ్ఛత కార్యక్రమం వైపు ప్రోత్సహించారు. స్వచ్ భారత్ లో భాగంగా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వైట్ వాష్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న చెత్త చెదారం, ప్లాస్టిక్ ని శుభ్రం చేసుకోవడం వల్ల పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించి, ప్రాథమిక పాఠశాల ప్రదేశాన్ని శుభ్రం చేసి,పాఠశాలకు వైట్ వాష్ చేశారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి

సూర్య, సెంటినరీ కాలనీ



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలనీ తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి గోకుల్ నగర్ యాదవ సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కలవచర్ల గ్రామంలో సుమారు 200 యాద వుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం, ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నామని తెలిపారు. కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరపున వినతి పత్రం అందచేశారు. సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్డు వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు తో మాట్లాడటం జరిగింది. అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కొయ్యడ కిష్టయ్య, ఒర్రే సదయ్య, బసుక అంజయ్య, మేకల ఓదెలు, శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య, కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలి

**- జిల్లా విద్యాధికారి డి.మాధవి**

సూర్య, మంథని



మంథని మండలం ఆరెంద జిల్లా పరిషత్ హైస్కూల్ ను బుధవారం జిల్లా విద్యాధికారి డి మాధవి సందర్శించారు. పదవ తరగతి పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని,పరీక్ష సమయంలో ఎలాంటి భయాలు, ఆందోళనలకు గురికావద్దని సూచించారు.అనంత రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, సుజాత, ఉపాధ్యాయులు శ్రీలత, సువార్త, గౌస్ఉద్దీన్ లు పాల్గొన్నారు.

# 5 వేల క్యూబిక్ మీటర్ల మట్టి తీయాలి...720 లక్షల టన్నుల బొగ్గు తీయాలి

**-ఇది 2025-26 సింగరేణి సంస్థ బొగ్గు టార్గెట్ -11 ఏరియాలకు ఉత్పత్తి లక్ష్యాలను కేటాయించిన సీ%డ%ఎండీ బలరాం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఓపెన్ కాస్ట్ లు, అండర్ గ్రౌండ్ మైన్ లు ఉన్నాయి. 2025- 26వ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-2025 నుంచి మార్చి-2026 వరకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సీ%డ%ఎండీ నునావత్ బలరాం, డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ( ఆపరేషన్), కొప్పుల వెంకటేశ్వర్లు(పీ%డ%పీ,పా) లు కేటాయించారు. 5 వేల లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి (ఓబి) తీసి...720 లక్షల టన్నుల(72 మిలియన్ టన్నుల)బొగ్గు ఉత్పత్తి చేయాలని నిర్దేశించారు.



**ఏరియా వారిగా బొగ్గు ఉత్పత్తి వివరాలు ఇవే :-**

కొత్తగూడెం ఏరియాలో పీ.వీ. కే-5 గని, వికె ఓసీపీ,జే వి ఎస్ ఓసీపీ-2, కిష్టారం ఓసిపి ఉండగా 156.50 లక్షల టన్నులు, ఇల్లందు ఏరియాలో కోయగూడెం ఓసీపీ-2, జె కె ఓసీపీ ఉండగా 50 లక్షల టన్నులు, మణుగూరు ఏరియాలో మణుగూరు ఓపెన్ కాస్ట్, ఓసీపీ-2 ఎక్స్టెన్షన్, ఓసీపీ-2 ఫేజ్-2, కొండపురం కంటిన్యూస్ మైనర్ ఉండగా 114.90 లక్షల టన్నులు, ఆర్జీ-1 ఏరియాలో జీడీకే-1%డ%3, జీడీకే 2%డ%2ఏ, జీడీకే-11 వ గని, ఓసీపీ-5 ప్రాజెక్ట్ ఉండగా 44.90 లక్షల టన్నులు, ఆర్జీ-2 లో వకీల్ పల్లె, ఓసీపీ-3 ఎక్స్టెన్షన్, ఫేజ్-2 లు ఉండగా 98.70 లక్షల టన్నులు, అర్జీ-3 ఏరియాలో ఓసీపీ-1, ఓసీపీ-2 ప్రాజెక్టులు ఉండగా 65 లక్షల టన్నులు, ఏ.పి.ఏ ఏరియా అడ్రియాల గని లో 15.50లక్షలు టన్నులు, బెల్లంపల్లి ఏరియాలో కైరిగూడ ఓపెన్ కాస్ట్ ఉండగా 35 లక్షల టన్నులు, మందమర్రి ఏరియాలో ఆర్.కె-5,6,7, న్యూటెక్, శ్రీరాంపూర్-1,3 గనులు, ఐకె-1ఏ గని, శ్రీరాంపూర్ ఓసీపీ-2, ఐకే ఓసీపీలు ఉండగా 65.16 లక్షల టన్నులు, భూపాలపల్లి ఏరియాలో కేటీకే-1,5,6,8 గనులు, కేటీకే ఓసీపీ-2,ఓసీపీ-3 లు ఉండగా 46.54 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాలను యజమాన్యం కేటాయించింది. సింగరేణి వ్యాప్తంగా భూగర్భ గనుల నుంచి 71 ఒక లక్షల టన్నులు, ఓపెన్ కాస్ట్ ల నుండి 649 లక్షల టన్నులు కలుపుకుని మొత్తం 720 లక్షల టన్నుల బొగ్గు సాధించాలి.

**ఓబీ తీసే వివరాలు ఇవే :-**

వి.కె. ఓపెన్ కాస్ట్ లో 125 లక్షల క్యూబిక్ మీటర్లు, జెవిఆర్ ఓసీపీ లో 570 లక్షల క్యూబిక్ మీటర్లు, కిష్టారం ఓసీపీ లో 174 లక్షల క్యూబిక్ మీటర్లు, కోయగూడెం ఓసీపీ-2 లో 120 లక్షల క్యూబిక్ మీటర్లు, జేకే ఓసీపీ లో 126 లక్షల క్యూబిక్ మీటర్లు, మణుగూరు ఓసీపీ-2 విస్తరణలో 406 లక్షల క్యూబిక్ మీటర్లు, మణుగూరు ఓసీపీ-2 ఫేజ్-2 లో 352 లక్షల క్యూబిక్ మీటర్లు, మణుగూరు ఓసీపీలో 124 లక్షల క్యూబిక్ మీటర్లు, జిడికే ఓసీపీ-5 లో 300 లక్షల క్యూబిక్ మీటర్లు, ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ఎక్స్ టెన్షన్ ప్రాజెక్ట్ లో 210 లక్షలు, ఓసీపీ-3 ఎక్స్ టెన్షన్ ఫేజ్-2 లో లక్షల క్యూబిక్ మీటర్లు, ఓసీపీ-1 లో 270 లక్షల క్యూబిక్ మీటర్లు, ఓసీపీ-2 లో 310 లక్షల క్యూబిక్ మీటర్లు, కెటికే ఓసీపీ-2 లో 160 లక్షల క్యూబిక్ మీటర్లు, కెటికే ఓసీపీ-3 లో 300 లక్షల క్యూబిక్ మీటర్లు, కైరిగూడ ఓసీపీ లో 353 లక్షల క్యూబిక్ మీటర్లు, కేకే ఓసీపీ లో 200 లక్షల క్యూబిక్ మీటర్లు, శ్రీరాంపూర్ ఓసీపీ-2 లో 220 లక్షల క్యూబిక్ మీటర్లు, ఐకె ఓసీపీ లో 220 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాలి.

# క్రమశిక్షణతో అపూర్వ విజయాలు సొంతం చేసుకోవచ్చు

**- జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి - స్ఫూర్తిదాయకంగా అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




విద్యార్థులకు క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని, క్రమశిక్షణతో అపూర్వ విజయాలు సొంతం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి అన్నారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డితో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనిటాట్స్ ప్రాంగణంలో "ఫ్లోరెంట్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరైనారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి అన్ని రంగాలలో పై చేయి సాధించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేసి సమాజంలో గర్వించదగ్గ విద్యార్థులుగా ఉండాలని సూచిస్తూ ప్రతి ఒక్కరూ వారికి నేర్పినటువంటి విషయాలను తూచా తప్పకుండా సాధన చేసి పట్టు సాధించినట్లయితే ఏ పోటీ పరీక్షల్లో అయిన విజయాన్ని సులభంగా సాధించడమే కాకుండా అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడవచ్చని చెప్పారు. నేడు ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయని ముఖ్యంగా విద్యార్థులకు బోధించే మార్గాలు చాలా విప్లవమాత్మకంగా మారుతున్నాయని వీటన్నింటిని కూడా ఉపాధ్యాయులు దృష్టిలో పెట్టుకొని సరియైన మార్గంలో అమలు పరచడమే కాకుండా సత్ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భారతదేశంలో విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉన్నత స్థానాలలో స్థిరపడతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు, అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులు అన్ని రంగాల్లో పై చేయి సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నిపుణులైన ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణ ఇప్పిస్తూ వారి విజయానికి కావలసిన వనరులను సమకూరుస్తున్నామని, ప్రణాళికలను రూపొందించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు సైతం ఎంపిక చేస్తూ ముందంజలో నిలుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు కావలసినవి సమకూర్చడమే కాకుండా పిల్లల విద్యను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోటుపాట్లను సరిదిద్ది వారిని అగ్రస్థానంలో కొనసాగించే విధంగా కృషి చేయాలని చెప్పారు.వేడుకలలో వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి వివిధ రకాల పోటీ పరీక్షలలో, ప్రతిభా పాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తూ చాలా చక్కటి ఫలితాలు సాధిస్తున్నందుకు పాఠశాల బృందానికి ప్రత్యేకంగా అభినందన తెలియజేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి, డిసిపి కరుణాకర్.

**- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ**
**- యువతకు వాలీబాల్ కిడ్స్ పంపిణీ**

**సూర్య ఓదెల**

పోలీసులు మీకోసం లో భాగంగా ఓదెల మండలంలోని పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పొత్కపల్లి పోలీసుల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పరీక్ష సామాగ్రి ,పరీక్ష పాడ్స్, కంపాస్ బాక్స్ ,పెన్నులు డిసిపి కరుణాకర్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థుల్లో ఆందోళన, భయం ఉంటుందని, భయం ఆందోళన వీడి ఆత్మవిశ్వాసం తో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. భయాన్ని పక్కన పెడితే అంతిమ విజయం మీ సొంతమని ఆయన అన్నారు .ఒత్తిడిని అధిగమించి పరీక్షలను పూర్తిచేయాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయ%శీ% మీద ఆధారపడిన కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులే ఉంటారని, వారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష పాడ్స్ పంపిణీ చేసినట్లు, రాబోయే వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా కనగర్తి ,ఓదెల ,పొత్కపల్లి గ్రామాలకు చెందిన యువతకి వాలీబాల్ కీట్స్ అందజేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ,సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, ఎస్సై రమేష్, పోలీసు సిబ్బంది, ఎంఈఓ రమేష్, అంజని కుమార్, సైకియాట్రిస్ట్ అనిత ,హెచ్ఎంలు లక్ష్మీనారాయణ , బి సాంబయ్య ఏసుదాసు, జె సర్వోత్తమ్ రెడ్డి, ప్రిన్సిపాల్ మోడల్ స్కూల్ శ్రీనివాస్, కే జ్యోతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్ ను అందరూ వినియోగించుకోవాలి

**- ప్రారంభించిన ఎస్ఓటు జీఎం ఎం.రాముడు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

స్విమ్మింగ్ పూల్ ను అందరూ వినియోగించుకోవాలని ఆర్జీ-2 ఎస్ఓటు జీఎం ఎం.రాముడు అన్నారు. ఆర్జీ-2 ఏరియా సిఇఆర్ క్లబ్ లో ఉన్న స్విమ్మింగ్ పూల్ ను ఎస్ఓటు జీఎం ఎం.రాముడు పున: ప్రారంభించారు. ఈ స్విమ్మింగ్ పూల్ ను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని, వేసవి కాలంలో పిల్లలకు, పెద్దవారికి స్విమ్మింగ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటుందని ఎస్ఓటు జీఎం ఎం.రాముడు అన్నారు. స్విమ్మింగ్ చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమములో డిజిఎం పర్సనల్ %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, నిమ్ ఇంచార్జ్ ఎస్డీఎం హుస్సైనీ, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సివిల్ ఇఇ వినయ్ సాగర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.